

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఉమ్మడి వరంగల్**

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 30 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22


# మోగిన నగారా

స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల


అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

రెండు విడతల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు

మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

అక్టోబర్ 23, 27 న ఎంపిటిసి, జెడ్పిటీసీ ఎన్నికలు

అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదిల్లో పంచాయతీ ఎన్నికలు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఎంపిటిసి, జెడ్పిటీసీ , సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికల

మిగతా 2లో..

## సరస్వతి మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు



2లో

# పులకించిన పుడమి



గంగ ఒడికి చేరిన గౌరమ్మ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అపురూపంగా సాగిన బతుకమ్మ వేడుకలు

ఆట పాటలతో మార్మోగిన పట్టణాలు, పల్లెలు

సమీపంలోని చెరువులు, వాగుల్లో బతుకమ్మల నిమజ్జనం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో సోమవారం పల్లె, పట్నం పూల వనంగా మారాయి

మిగతా 2లో..
















## సరస్వతి మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు



హనుమకొండ, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్, సరస్వతి మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్రకాళి దేవ స్థానంలో భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు సోమవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు అమ్మ వారికి నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మ వారిని సరస్వతిమాతగా అలంకరించ డానికి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మ వారిని సరస్వతిమాతగా అలంకరించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మోగిన నగారా

### స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి..

షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని సోమవారం విడుదల చేశారు. సెప్టెంబర్ 29 నుండి నవంబర్ 11 వరకు ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని వెల్లడించారు. ఎంపిటిసి, జెడ్పిటీసీ స్థానాలకు రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి వచ్చే నెల 17న షెడ్యూల్ రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం వరకు ఉంటుందని, అదే రోజు కౌంటింగ్ నిర్వహించి విజేతలను ప్రకటిస్తారు. సర్పంచ్ , రాష్ట్ర సర్కార్ నుంచి రిజర్వేషన్ల కు సంబంధించిన జాబితా ఎన్నికల సంఘానికి అందడంతో దాని ఆధారంగానే ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని తెలి పారు. ఎంపిటిసి, జెడ్పిటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ ఐదు దశల్లో ఉంటుంది.

# పులకించిన పుడమి





మొదటి పేజీ తరువాయి..

సద్దుల బతుకమ్మ ను ఘనంగా నిర్వహించారు. ఆడపడుచుల రకరకాల పూలతో తీర్చి దిద్దిన బతుకమ్మలతో సందడి చేశారు. బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆట పాడి ఆనందంగా గడిపారు. రామ రామ ... ఉయ్యాలో ... రామనే శ్రీ రామ ఉయ్యాలో... అంటూ సాగిన పాటలు మర్మోగాయి. ఐదు రకాల పులిహోరలు, సద్దులను నైవేద్యంగా సమర్పించు కున్నారు. అమ్మా గౌరమ్మ బతుక మ్మ తల్లి మల్లేడు తొందరగా వచ్చి మాతో పూజలందుకో అని వేడుకున్నారు. మొదటి వాయినం బతుకమ్మ కు సర్పిం చారు. అనంతరం చెరువులు, వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.







# భారత్ ను విశ్వ గురు స్థానంలో నిలపడమే సంఘ్ లక్ష్యము



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్య శతాబ్ది లో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో వీరభద్రాపురం లో ఏర్పాటు చేసుకున్న విజయదశమి ఉత్సవానికి ప్రధాన వక్తగా విచ్చేసిన వరంగల్ విభాగ్ ప్రచార ప్రముఖ్ మిట్టపెల్లి వేణుగోపాల్ మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా సంఘము చేసిన తపస్సు కారణంగా నేడు సమాజంలో సత్ఫలితాలను చూడగలుగుతున్నాము. దేశము అభివృద్ధి పథం లో నడవాలంటే యావత్ జాతి ప్రజలు అందరూ కూడా పంచ పరివర్తన్ గా పిలువబడే ఐదు అంశాలు





సామాజిక సామరస్యం. పర్యావరణ హితమైన జీవనం, కుటుంబ ప్రబోధన్, స్వదేశి-స్వ ఆధారిత జీవనం, పౌర నియమాలు పాటించడం గూర్చి తెలియజేసి వాటిని తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన పొనగంటి శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ సంఘటితంగా ఉన్నపుడే విజయాలు సాధిస్తామని తెలియజేశారు. అనంతరం సంఘ ప్రార్ధనతో ముగింపు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వెంకటాపురం ఖండ కార్యవాహ శ్రీ భోదెబోయిన జయరాం నాగేంద్ర , పురప్రముఖులు, మాతలు యువజనులు పాల్గొనడం జరిగింది.

## సరస్వతి అవతారంలో కొలువైన దుర్గామాత

### ప్రత్యేక పూజలు చేసిన పసరా ఎస్ఐ



గోవిందరావుపేట, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య): తొమ్మిది రోజులపాటు భక్తులచే విశేష పూజలు అందుకోనుంటున్న దుర్గామాత సోమవారం సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మండలంలోని పసర గ్రామంలో గల రామాలయంలో సరస్వతీ అవతారంలో కొలువై ఉన్న అమ్మ వారిని పసర ఎస్సై అచ్చ కమలాకర్ సకుటుంబ సమేతంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై దంపతులకు రామాలయ కమిటీ ఘన స్వాగతం పలకగా పసర గ్రామ ప్రధాన అర్చకులు డింగరి రంగాచారి అమ్మ వారి సమక్షంలో ఎస్ఐ అచ్చ కమలాకర్ దంపతులతో అష్టోత్తర కుంకుమాభి శేఖాలు జరిపించి ఆశీర్వచనాలు అందించడం జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలి

పర్వతగిరి (సెప్టెంబర్ 29 )సూర్య న్యూస్: వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కొంకపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ పరిధి స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి చిన్నపాక శ్రీనివాస్ మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి పనిచే యాలని సూచించడం జరిగింది. గ్రామ సమన్వయ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అలాగే రాబోయే సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు కలిసి జరగబోయే ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ కరిమిళ్ళ మోహరావు. మాజీ సర్పంచ్ వర్కాల రమేష్. కరిమిళ్ళ హరిప్రసాద్.మాజీ సర్పంచ్ గోపగని రాజు. రాయబారపు రవి. మాజీ రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ దండు అశోక్. శివరాత్రి కుమారస్వామి. ఎండి మైనుద్దీన్. డాక్టర్ రాజశేఖర్. గొల్లపల్లి మధు. వర్కల రమేష్. రమేష్ రాసురి రఘుపతి. రఘుపతిరావు వెలిశాల రాజకుమార్ కోతుల మధు. మేకల రవి. పల్ల కుమార్ స్వామి. గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జులుగా రాసూరి రఘుపతి. మాదాసి మధు.దండు అశోక్.వెలిశాల రాజకుమార్. ముఖ్య కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది. బూత్ కన్వీనర్లుగా గొల్లపల్లి మధు ఎండి మైనుద్దీన్ ఎన్నుకోవడం జరిగింది.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించిన ఎమ్మెల్యే యశస్విని

రాయపర్తి, సెప్టెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు అనంతరం దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో





భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. నవరాత్రి పర్వదినాలు మనకు ధైర్యం, శక్తి, సమైక్యతను ప్రసాదించే శుభదినాలు అని పేర్కొన్నారు.సంస్కృతి,సాంప్రదాయాలకు నిలయం తెలంగాణ రాష్ట్రం అన్నారు. పండుగల ద్వారా ప్రజల మధ్య ఐక్యత, స్నేహభావం మరింతగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, నాయకులు ముద్ర బోయిన వెంకన్న, గజవెల్లి శేఖర్, గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ గా గండ్ర నవీన్ రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: డిప్యూటీ కలెక్టర్గా గండ్ర నవీన్ రెడ్డి సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన నవీన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్లో డిప్యూటీ కలెక్టర్గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భం గా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెసులుకున్నారు. ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



### కాంపౌండ్ వాల్ నిర్మిత పనులను
## వేగవంతంగా పూర్తి చేయండి
### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
### రెండు పడక గదుల సముదాయం లో నీటి సరఫరా ఏర్పాటు పై పరిశీలన



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: కాంపౌండ్ వాల్ నిర్మిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హన్మకొండ లోని వెహికల్ షెడ్ ప్రాంతం లో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మిత పనులతో పాటు సమీపం లో గల రెండు పడకల గదులు సముదాయం (2 బి హెచ్ కే) లో నీటి సరఫరా వసతి కల్పన కోసం చేయాల్సిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ హన్మకొండ లోని బాల సముద్రం లో గల వెహికల్ షెడ్ ప్రాంతం లో బల్దియా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అదే ప్రాంతం లో గల రెండు పడకల గదులు సముదాయం లో క్షేత్ర స్థాయిలో సందర్శించి ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికి నీటిని వినియోగించు కోవడానికి వీలుగా సంయుక్తం గా సంప్ ఉందని అట్టి సంపు నకు కార్పొరేషన్ నీటిని సరఫరా చేస్తుందని సంపు నుండి వాటర్ ట్యాంక్ నకు వాటర్ ను పంపించాల్సిన అవసరం ఉందని అట్టి పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,ఈ ఈ రవి కుమార్, డి ఈ లు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోయి రా గౌరమ్మ... పోయి రావమ్మా..
# మల్లొచ్చే ఏడు మళ్లీ రావమ్మా



### రాయపర్తి లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
### వేడుకలలో పాల్గొన్న ఏకశిలా చైర్మన్ డాక్టర్ సంధ్యారాణి కరుణాకర్ రెడ్డి దంపతులు

రాయపర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : రాయపర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య గత తొమ్మిది రోజులుగా ఆడపడుచులంతా కలిసి ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకలు సోమవారం చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలతో మండలంలోని అన్ని గ్రామాలలో ఆడపడుచులు అక్కా చెల్లెళ్ళు అంతా కలిసి ఆడి పాడి బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసి పోయిరా బతుకమ్మ పోయి రావమ్మ మల్లొచ్చే ఏడు మళ్లీ రావమ్మా అంటూ ఆడపడుచులు చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు ఉదయమే ఆడపడుచులు అంతా కలిసి తమ ఇంటి ఇల్లుపాదులు తీర్చుకొని తమ ఇల్లు ముందట రంగురంగుల పువ్వులు గునుగు తంగేడు రుద్రాక్ష గులాబీ చామంతి బంతి పూలు తెచ్చి తీరొక్క పూలతో అందమైన బతుకమ్మను పేర్చి గౌరమ్మకు నిలయమైన గుమ్మడి పువ్వును బతుకమ్మపై ఉంచి పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు ఇంటిలోని ఇష్ట దైవాల ముందు బతుకమ్మను ఉంచి ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక వంటకాలతో తయారు చేసిన సద్దుల ముద్దలను నైవేద్యంగా పెట్టి మొక్కులు సమర్పించుకున్నారు అనంతరం ఆడపడుచులంతా బతుకమ్మలను పట్టుకుని డీజే సప్పులతో డప్పు వాయిద్యాలతో కోలాటాల పాటలకు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ గ్రామాలలోని వీధుల గుండా చెరువు గట్ల కు చేరుకున్నారు అనంతరం గ్రామంలోని ఆడపడుచులంతా బతుకమ్మలను ఒక్క దగ్గర పెట్టి వెంపలి చెట్టును మధ్యలో ఉంచి వాటి చుట్టూ ఆడపడుచులు అంత ఒక్కిసి పువ్వేసి చందమామ రెండు జాము లాయే చందమామ అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ నృత్యాలు వేస్తూ అలరించారు అనంతరం బతుకమ్మలను చెరువులోని నిమజ్జనం చేశారు పోయిరా బతుకమ్మ పోయి రావమ్మ మల్లొచ్చే యేడు మళ్లీ రావమ్మా అంటూ ఆడపడుచులు దీవెనలు పెట్టి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు గౌరమ్మకు ఇష్టమైన ప్రత్యేక వంటకాలతో తయారుచేసిన సద్దుల ముద్దులను తోటి ఆడపడుచులతో కలిసి పంచుకొని ఒకరికి ఒకరు తినిపించుకున్నారుకాట్రపల్లి వేడుకల్లో పాల్గొన్న



ఏకశిలా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సంధ్యారాణి కరుణాకర్ రెడ్డి మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని జరుపుకుంటున్న సద్దుల బతుకమ్మ వేడుకలలో గ్రామ అభివృద్ధి ప్రదాతలు ఏకశిల హాస్పిటల్ హనుమకొండ చైర్మన్ డాక్టర్ కుందూరు సంధ్యారాణి కరుణాకర్ రెడ్డి మమత హాస్పటల్ ప్రముఖ డెంటలిస్ట్ ఖమ్మం డాక్టర్ కుందూరు మోని వినయ్ కుమార్ రెడ్డి దంపతులు హాజరై బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ రాష్ట్ర పండుగలు అని అన్నారు ప్రతి సంవత్సరం గ్రామంలో బతుకమ్మ దసరా ఉత్సవాలలో పాల్గొని గ్రామస్తులతో కలిసి బతుకమ్మ దసరా సంబరాలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు అనంతరం గ్రామస్తులతో కలిసి సరదాగా ముచ్చటించారు సద్దుల బతుకమ్మ వేడుకలతో గ్రామాలన్నీ సందడిగా మారాయి ఆడపడుచులు తోబుట్టువులు అంతా ఒక దిక్కు కూర్చుని పిల్లాపాపలతో ముచ్చటిస్తూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడుపుతున్నారు





# పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకానికి ఎంపికైన జనగామ జిల్లా

**వ్యవసాయ ఉత్పాదకత పెంపు**

**పంటల వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం**

**నీటిపారుదల మౌలిక సదుపాయాల మెరుగు**

**స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు ఎక్కువ ప్రాధాన్యత**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం వ్యవసాయ రంగం లో ఒక చారిత్రాత్మక మార్పు తెచ్చే పథకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ₹ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారువ్యవసాయ ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, మెరుగైన నీటిపారుదల, రుణాల సులభతరం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పి యం ధాన్య కృషి యోజన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 100 జిల్లాలను గుర్తించగా ఇందులో తెలంగాణ నుంచి ఎంపికైన 4 జిల్లాల్లో జనగామ జిల్లా కూడా ఉందన్నారు. ఎంపికైన నాలుగు జిల్లాలకు రూ.960 కోట్ల వార్షికవ్యయంతో ఆరేళ్లపాటు ఈ పథకం అమలుఅవుతుందని తెలిపారు. తద్వారా వ్యవసాయఉత్పాదకత , పంటల మార్పిడి, నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచే విధంగా ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వ్యవసాయ రంగం లో ఒక చారిత్రాత్మక మార్పు వస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను విస్తరించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం నిల్వ సదుపాయాలను బలోపేతం చేయడం, మైక్రో ఇరిగేషన్ వంటి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను సులభతరం చేయడం అన్నారు. జిల్లాల్లోఉత్పాదకత, మౌలిక సదుపాయాలు రైతులుఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం2025-26 బడ్జెట్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ పథకం కింద 11 మంత్రిత్వ శాఖలు,విభాగాల కింద అమలులో ఉన్న 36 పథకాల నుఏకీకృతంగా సమన్వయం చేస్తారని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి. మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్, అయిల్సీడ్స్, ఆయిల్ పామ్, హార్టికల్చర్ మిషన్,కృషి యోజన ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి కమిటీలు,రాష్ట్ర స్థాయి స్టీరింగ్ గ్రూపులు,జాతీయ స్థాయి పర్యవేక్షణ సంస్థలతో ఈ పథకం మూడు అంచెల ద్వారా అమలు అవుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 'జిల్లాధన్-ధాన్య కృషి సమితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కమిటీ జిల్లా స్థాయి వ్యవసాయ, అనుబంధరంగాల ప్రణాళికను సిద్ధం చేసి, అమలును పర్యవేక్షిస్తుంది. జిల్లాస్థాయిలో బేస్ లైన్ సర్వే నిర్వహించి ఉత్పాదకతలోపాలు, నీటి వనరులు, మార్కెట్ మౌలిక సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్, రుణాల పరిస్థితి మొదలైన అంశాలను విశ్లేషణ చేసి వాటి ఆధారంగా 5 సంవత్సరాల ఫలితాల ఆధారిత కార్యాచరణ ప్రణాళికసిద్ధం చేస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణను బలోపేతం చేయడానికి, ప్రతి జిల్లాకు కేంద్ర నోడల్ అధికారులను నియమిస్తారు వారు క్రమం తప్పకుండా క్షేత్ర సందర్శనలు నిర్వహించడం , పురోగతిని పర్యవేక్షించడం, స్థానిక బృందాలతో సమన్వయం చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ పథకం పంటల వ్యవసాయం మాత్రమే కాకుండా పండ్లు,మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, పశుసంవర్ధకం, వ్యవసాయ అటవీ రంగాలపై దృష్టి పెడుతుందని, స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్ని పెంచడం ద్వారా ఈ పథకం గ్రామీణ పరివర్తనలో విశేషమైన మార్పు రానుందని తెలిపారు.అన్ని కన్వర్జింగ్ పథకాల సమన్వయ అమలుకు మార్గనిర్దేశం చేస్తూ ప్రతి ధన్-ధాన్య జిల్లా పురోగతిని కేంద్ర పర్యవేక్షణ డాష్బోర్డ్లో 117 కీలక పనితీరు సూచికలు ఉపయోగించి ట్రాక్ చేస్తారని , పనితీరును అంచనా వేయడానికి, అంతరాలను హైలైట్ చేయడానికి జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి నెలవారీగా సమీక్షిస్తారన్నారుప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన వ్యవసాయంలో అత్యంత నిరంతర నిర్మాణాత్మక సవాళ్లను పరిష్కరిస్తూ, ఉత్పాదకతను పెంచడానికి, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి, జీవనోపాధిని మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమం అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

## ఆనందంగా పండుగ వేడుకలు జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: ఆనందంగా పండుగ వేడుకలు జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఆయన జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగలశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా, ఆడబిడ్డల ఆరాధన పండుగగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నట్లు తెలిపారు. అలాగే దసరా పండుగ శక్తి ఆరాధనకు సంకేతమని, ఈ రెండు పండుగలు ప్రజలందరికీ ఆనందం, సౌఖ్యం, ఐకమత్యం కలిగించాలని ఆకాంక్షించారు.9 రోజుల పాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో దిగ్విజయంగా జరుపుకున్నారని తెలిపారు.

## ప్రజాసేవలో సమర్థవంతంగా పనిచేయాలి

**విధుల్లో చేరిన నూతన డిప్యూటీ కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



ములుగు, సూర్యప్రతిని సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్): ప్రజాసేవలో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ రెడ్డి సూచించారు. సోమవారం డిప్యూటీ కలెక్టర్గా నియమితులైన కొత్తపల్లి కుశీల్ వంశీ సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన కొత్తపల్లి కుశీల్ వంశీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం తల్లి, తండ్రి బంధు మిత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్లో డిప్యూటీ కలెక్టర్గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థ వంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెసులుకున్నారు. ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ



## కట్టమల్లన్న చెరువు వద్దకు బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు





గీసుగొండ సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఆడపిల్లల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు ముగిశాయి.తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వుతో బతుకమ్మలు పేర్చి.. ఒకే వేదిక వద్ద ఉంచి వాటి చుట్టూ మహిళలు, యువతులు ఆడి పాడారు.గౌరమ్మకు ఇష్టమైన నైవేద్యాలు రోజుకొకటి సమర్పించి భక్తిని చాటుకున్నారు.చివరి రోజు సోమవారం సద్దుల బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు .వేడుకలు ముగింపు సందర్భంగా ''బతుకమ్మ పోయి రావమ్మా.. వచ్చే ఏడు మళ్లీ రావమ్మా'' అంటూ పాటలు పాడి బతుకమ్మలను కట్టమల్లన్న చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చుకున్నారు.గౌర్రెకుంట,కీర్తి నగర్,లేబర్ కాలనీ,గరీబ్ నగర్ నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.కాగా నిర్వహకులు ఏర్పాటు చేసిన బతుకమ్మ పోటీలో ఉత్తమ బతుకమ్మలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి శివ మనీషా శివకుమార్ బహుమతులు అందచేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గీసుగొండ ఎస్ ఐ లు రోహిత్,అనిల్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఆడిపాడిన ఆడపడుచులు**



మంగపేట, సెప్టెంబర్ 29, సూర్య ( మేజర్ న్యూస్ ) : తెలంగాణలో ప్రత్యేకంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సోమవారం మంగపేట మండలంలో వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకను పురస్కరించుకొని మహిళలు ఉదయాన్నే పవిత్ర స్నానాలు చేసి వివిధ రకాల పువ్వులతో యువతులు, మహిళలు తాంబూలాలలో బతుకమ్మను పేర్చి ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డప్పు చప్పుళ్ళ మధ్య బతుకమ్మను ఎత్తుకుని తమ తమ పరిధిలోని గద్దెల వద్దకు చేరుకుని బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలోని వాగుల్లో, చెరువుల్లో, పవిత్ర గోదావరి నదిలో బతుకమ్మను నిమజ్జనం చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని ప్రసాదాలను పంచుకున్నారు. బతుకమ్మ నిమజ్జనం సంధర్భంగా మండలంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి పర్యవేక్షణలో పోలీసులు తగిన బందోబస్త్ నిర్వహించారు.

# ఉద్రుతంగా సమ్మక్క బ్యారేజ్ వద్ద గోదావరి

## బ్యాక్ వాటర్ తో నీట మునిగిన మిర్చి పంటలు

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామం వద్ద నిర్మించిన సమ్మక్క సాగరం (తుపాకులగూడెం బ్యారేజ్ ) వద్ద జలకళ సంతరించుకుంది. సమ్మక్క సాగరం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 83 మీటర్లు కాగా సాయంత్రం 5గంటల సమయంలో 83.85 మీటర్లుగా నమోదు అయ్యింది. బ్యారేజ్ మొత్తం 59గేట్లకు గాను 59గేట్లను పైకి ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు వదులుతున్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇంద్రవతి నది మరియు మేడిగడ్డ బ్యారేజ్ నుంచి సుమారు 10లక్షల 20వేల 790 క్యూసెకుల నీళ్లు వచ్చి చేరుతుంది

### నీట మునిగిన మిర్చి పంటలు

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో మిర్చి పంట కాస్తా గోదావరి బ్యాక్ వాటర్ రావడంతో మునిగిపోయాయి.పూర్తి వివరాల్లోకి వెళ్తే ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి ఉప్పొంగడంతో గూర్రేవుల గ్రామంలోని మాదాసు దుర్గా ప్రసాద్ రెండున్నర ఎకరాల్లో వేసిన



మిర్చి పంట నీట మునిగి పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసాడు.. గత 2సంవత్సరాలనుండి నుండి మిర్చి పంటకు మార్కెట్ లో ధర లేక ఇబ్బంది పడ్డామని ఈ సంవత్సరం అయినా పంట చేతికి వస్తుందని అనుకున్న సమయంలో గోదావరి బ్యాక్ వాటర్ రూపంలో నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ,రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం వచ్చేలా చూడాలని వేడుకున్నాడు..

### రెవిన్యూ అధికారుల అప్రమత్తం







ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సమ్మక్క బ్యారేజ్ కి భారీగా వరద వస్తుందని, సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కన్నాయిగూడెం తహసీల్దార్ యం. డి సర్వర్ అన్నారు. సోమవారం రోజున స్థానిక రెవిన్యూ సిబ్బందితో కలిసి బ్యారేజ్ వద్ద గోదావరి ఉదృతి పరిశీలించడం జరిగింది. బ్యారేజ్ వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం సమీప గ్రామాల్లోకి బ్యాక్ వాటర్ వచ్చే అవకాశం ఉండటంతో వెంకట్రాజ్ పల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమం మండలం రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణేష్ పాల్గొన్నారు.





## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**ఆర్థికసాయం అందించిన తొర్రూరు ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి**

తొర్రూరు సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అతియా తరన్నుమ్ నెట్ – యూజీ 2025లో 509 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు సాధించింది.అలాగే ధర్మారపు లోకేష్ మంచిర్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్లో ఎంబిబిఎస్ ప్రభుత్వ సీటు దక్కించు కున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి వీరిని కలసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంబిబిఎస్ సీటు సాధించడం అంత తేలికకాదు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని తల్లిదండ్రుల కలను నెరవేర్చిన ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు. వీరి విజయాన్ని చూసి మరెందరో విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించి మన ఊరికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను. ఏ పేద విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించేందుకు అవకాశం వచ్చినా, మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ముందుండి సహాయం చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో సద్దుల బతుకమ్మ సందడి

**అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ**

**మహిళలంతా సద్దుల బతుకమ్మ తో రావడంతో**

**తొర్రూర్ పెద్ద చెరువు పూలవనంగా మారింది**



తొర్రూర్ సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పెద్ద చెరువు వద్ద పట్టణంలో ఉన్న మహిళా మణులంత రంగురంగుల పూలతో సద్దుల బతకమ్మ పేర్చి సందడి చేశారు. చెరువు అంత పూలవనంగా మారింది. సోమవారం ఈ పండుగ చివరి రోజు కావడంతో మహిళలంతా కోలాటపాటలతో డీజే మోతలతో, ఆటపాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సందడి చేయడం జరిగింది. ప్రతి ఏటాబ తుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన ఘట్టం. ఇది స్త్రీల పండుగ. ప్రపంచంలో పువ్వులతో దేవుడిని పూజించే సంస్కృతి ఉంటే, కానీ తెలంగాణలో పూలనే దేవుడిగా ఆరాధించే గొప్ప సాంస్కృతి ఉండడం గర్వకారణం. ఈ తొమ్మిది రోజుల పండుగలో, మహిళలు రంగురంగుల పూలను ఏడు అంచులున్న బతుకమ్మలో పేర్చి, దేవుని పూజించి, బతుకమ్మ పాటలు పాడుతారు. ప్రతిరోజు వివిధ రకాల పప్పులు, ధాన్యాలతో చేసిన నైవేద్యాలు గౌరమ్మకు సమర్పిస్తారు. చివరి రోజున సద్దుల బతుకమ్మతో ముగిస్తారు. బతుకమ్మ పండుగలో ముఖ్యమైన అంశాలుపూల అమరిక:





మహిళలు బతుకమ్మను త్రిభుజాకారంలో తంగేడు, గునుగు, ఎరుపు బంతి పువ్వులు వంటి పలు రకాల పువ్వులతో అలంకరిస్తారు.

**నైవేద్యాలు:** ప్రతిరోజు గౌరమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు. మొక్కజొన్నలు, జొన్నలు, నువ్వులు, పప్పులు, బెల్లం, పాలు వంటివి వీటిలో ఉంటాయి. పాటలు మరియు ఆటలు: బతుకమ్మ చుట్టూ మహిళలు చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, వలయాలుగా తిరుగుతూ ఉంటారు. సంస్కృతి,

**సంప్రదాయాలు:** ప్రకృతితో అనుబంధాన్ని, స్త్రీ శక్తిని, పంటల ప్రాముఖ్యతను ఈ పండుగ తెలియజేస్తుంది. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై ఈ పండుగ సద్దుల బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో కార్యక్రమం అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది.ఈ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగే కాదు, స్త్రీల ఆనందానికి, పర్యావరణాన్ని గౌరవించడానికి కూడా ఒక గుర్తు. అక్క చెల్లెల్లు మన సాంస్కృతి సాంప్రదాయానికి ఓ చిహ్నాలుగా ఈ పండుగ తెలంగాణలో మహిళ లోకానికి ప్రత్యేకతను కలిగి ఉంటుంది. ఈ సంస్కృతి అనేది ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రంలో తప్ప మరి ఎక్కడా కూడా కనిపించదు.



# పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం

లబ్ధిదారులకు ఎవరికైనా డబ్బులు ఇచ్చినట్టు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా

నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కడుపులో పెట్టుకొని చూసుకుంటా సముచిత స్థానం కల్పిస్తా





హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేడ్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం 13 డివిజన్ల పరిధిలోని 1,55,56,65 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 40 మందికి మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలిపారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పరిపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లీస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బురుద జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని డ్రామారావు మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో, తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరని తెలిపారు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు.పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వమే ఇసుక తీసుకోవచ్చి కేవలం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కేటిఆర్ (డ్రామారావు) పిల్లలు కష్టపడి చదవి ఉద్యోగాలు సాధిస్తే డబ్బులకు అమ్ముకున్నారని దుష్ప్రచారం చేస్తూ వారి మనో భావాలను దెబ్బ తీస్తూ కుట్రలు రాజకీయం పబ్బం గడుపుతున్నారని తెలిపారు. ప్రజలందరూ గమనించాలన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు కొంక హరిబాబు, అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, దేవరకొండ అనిల్ కుమార్, శనిగరపు అనిత, బత్తుల స్వాతి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్ తో పాటు మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మహిళల చిన్నారుల ఆటపాటలతో హోరేత్తిన గ్రామాలు**

**పోయిరా.. బతుకమ్మ పోయి రా ..అంటూ ఘనంగా నిమజ్జనం**

**ప్రశాంతంగా ముగిసిన పూల పండగ**





చిట్యాల, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణం ప్రకృతి ప్రసాదించిన పూల పండుగ గా కోలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు సాగిన పూల పండుగ ను మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సద్దుల బతుకమ్మను ఉదయం నుంచి ప్రకృతిలో దొరికే తీరొక్క పూలను సేకరించి గుమ్మడి ఆకులతో గునుగు, తంగేడు పువ్వులు, బంతి పూలు వివిధ రకాల రంగులతో కూడిన పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మలను పూజించారు. సాయంత్రం పిల్లాపాపలతో కలిసి బతుకమ్మలతో డప్పుల సప్పులతో డీజే



సిస్టంతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేకంగా అలంకరణ చేసిన స్థలంలో ఆడి పాడారు. కోలాటాలు, నృత్యాలు, ఆట పాటలతో చిన్నారులు, యువతులు, మహిళలు హోరెత్తించారు. బతుకమ్మ నేపథ్యాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ యాసలో పేరడి పాటలతో ఆలరించారు. మండల కేంద్రంలో మూడు చోట్ల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సద్దుల బతుకమ్మ ముగింపు సందర్భంగా మహిళలు తమ వెంట తెచ్చుకున్న సత్తు పిండి, పదార్థాలను ఒకరి ఒకరు వాయినం ఇచ్చుకుంటూ పోయి రావమ్మా బతుకమ్మ పోయిరా అంటూ వీడ్కోలు చెబుతూ సమీప కుంటలు, చెరువులలో బతుకమ్మ లను ఘనంగా నిమజ్జనం చేశారు. మండలంలో పలు గ్రామాలలో సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు సందర్భంగా సిఐ దగ్గు మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, రెండవ ఎస్ఐ హేమ, ఏఎస్ఐలు సమ్మిరెడ్డి, మధుసూదన్, పోలీస్ సిబ్బంది బందో బస్తు ఏర్పాటు చేయగా ఎలాంటి ఆటంకాలు లేకుండా సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.



ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను

# తూచా తప్పకుండా పాటించాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఎన్నికల సంఘం కమిషనర్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు .సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.రెండు విడతలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్, సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని అన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో జిల్లాలోని ఆరు మండలాల్లో 67 ఎంపీటీసీ స్థానాలకు, రెండో విడతలో మిగతా 6 మండలాల్లో 62 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఎన్నికల విధులకు సంబంధించి రెండు దఫాలుగా ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

వరంగల్, సెప్టెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూరాష్ట్రంలో రెండు దపాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వీఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ॰ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 5 జెడ్.పి.టి.సి., 64 ఎం.పి.టి.సి. స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 6 జెడ్.పి.టి.సి., 66



ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కార్యక్రమంలో డి.సి.పి. అంకిత్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిపిఓ కల్పన, శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సహాయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వాసుమతి, నోడల్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్**

**జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.జిల్లాలో ఎంపీటీసీ 193, జడ్పిటిసి18 స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఆర్వోలు 22 అసిస్టెంట్ ఆర్వోలు 22 లను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, ఎంపిటిసి జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు 1066, ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా





ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.హైదరాబాదు నుండి స్టేట్ ఎలక్షన్ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.482 గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం 182 మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు 578 మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు 4110 ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామన్నారు.ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,రెవెన్యూ కె. అనిల్ కుమార్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్,సంబంధిత అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఆలు బాకా ముత్తారం గ్రామంలో వైద్య శిబిరం



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం సోమవారం రోజున సబ్ సెంటర్ ఆలు బాకా గ్రామం ముత్తారం గ్రామంలో మాతా శిశువు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలోఇంటింటి మలేరియా సర్వే ఇంటి వద్ద గర్భిణీలు పరీక్షించడం జ్వరం ఉన్నవారి కి రక్త పూత సేకరణ ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు





చేయడం జరిగింది గ్రామంలో వైద్య శిబిరం నిర్వచించి వైద్య పరీక్షలు వారికి మందులు అందజేయడం జరిగిందిశిబిరంలో పరీక్షించుకున్న వారు 42గర్భవతులు మూడు . బాలింతలు రెండు. రక్తపుత సేకరణ మూడు ఇతరత్రా వారికి చేయడం జరిగింది. కార్యక్రమంలో .హెచ్ ఇ ఓ. కోటిరెడ్డిహెల్త్ అసిస్టెంట్. మోహన్ . ఏఎన్ఎం. ధనలక్ష్మి. ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## పేదల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య: పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలంలో మూడు లక్షల తొంబై ఏడు వేల ఐదు వందల రూపాయలు విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్,సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,మండల నాయకులు అనుమాండ్ల రాజీ రెడ్డి,మెండు సంపత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



రాయపర్తి,సెప్టెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని జయరాం తండా(ఎస్)గ్రామానికి చెందిన బానోత్ బాలు నాయక్ కూతురు బానోత్ అన్షిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా సోమవారం బాధితులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,కర్ర రవీందర్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు ₹లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,మాజీ సర్పంచ్ బానోత్ పద్మరవి, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి దయాకర్ రావు తండ్రి విగ్రహానికి పూలమాల వేసిన కుటుంబ సభ్యులు

పర్వతగిరి (సెప్టెంబర్ 29 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు తండ్రి ఎర్రబెల్లి జగన్నాథరావు విగ్రహానికి. కుటుంబ సభ్యులు తక్కల్లపల్లి ఆదిలక్ష్మి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు పర్వతగిరి గ్రామానికి జగన్నాథ రావు చేసిన సేవలను గుర్తు చేశారు. అనేక సంవత్సరాలు సర్పంచ్ గా జగన్నాథ రావు పర్వతగిరికి సేవలు చేశారని అన్నారు .





## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరమార్శ


మల్హర్, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన విజయగిరి వెంకటి, డేగరి సమ్మయ్య, మంతెన చిన్నక్క ల కుటుంబాలను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎడ్లపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పరమార్శించి అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిడీ సమ్మయ్య, బూత్ కమిటీ ఉపాధ్యక్షులు జనగామ లక్ష్మీరాజం, యూత్ నాయకులు మద్దెల రాజకుమార్, మంతెన సంపత్, గుర్రం అరవింద్, మంతెన సుమన్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ తొగరి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతకాని బాపు, గుర్రం సారయ్య, విజయగిరి సమ్మయ్య, హమాలి సంఘా పెద్దలు సూరం శంకర్, పేట పోచయ్య, గుర్రం నాగేష్, దేవేందర్, మల్లేష్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



గణపురం రూరల్ సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన₹ఈర్ల సారయ్య భార్య ఈర్ల రాజమ్మ అనారోగ్యం తో మృతిచేందగా ఆమె కుటుంబ సభ్యులను సోమవారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు లు పరామర్శించారు వారి వెంట మాజీ సర్పంచ్ లు రామంచ భద్రయ్య, గంధం ఓదాకర్,, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాలా వెంకటేష్,, నాయకులు శివరాత్రి గణేష్, భూపతి కృష్ణ, లక్ష్మీనారాయణ, బొబ్బాల సాంబయ్య, కుమ్మరి రవి,మీనుగు అశోక్ తదితరులు ఉన్నారు.

## ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆడపడుచులకీ, వర్ధన్నపేట నియోజకవర్గ ఆడ బిడ్డలందరికీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు సోమవారం సాయంత్రం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నుండి మీడియాకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. పట్టణ/ బస్తీ, మండల, గ్రామాలల్లో నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటాపాటలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావారణాన్ని సంతరించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా విజయాలను అందించే విజయదశమిని స్వాగతిస్తూ, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే నాగరాజు ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా, ప్రజలంతా సుఖశాంతులతో జీవించి, దినదినాభివృద్ధి పొందేలా దీవించాలని అమ్మవారిని ఎమ్మెల్యే నాగరాజు ప్రార్థించారు. ప్రభుత్వం తరపున ప్రజలందరికీ పండుగలు ఆనందంగా జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం. పండుగల సందడిలోనూ భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో ఈ పండుగలను జరుపుకొని మన తెలంగాణ సాంస్కృతిక గర్వాన్ని దేశానికంతటికి చాటి చెప్పాలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.

## వరంగల్ ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా అమృత రావు



వరంగల్ లీగల్: సెప్టెంబర్ 29: మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా జిల్లాకు చెందిన న్యాయవాది రోడ్డ అమృతరావు నియామకం అయినట్లు అమృత రావు సోమవారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఈ నెల 15న నే ఉత్తర్వులు జారీ చేశారు.సదరు ఉత్తర్వులను అందుకున్న అమృతరావ్ వరంగల్ ప్రధాన జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిని కలిసి రిపోర్టు చేసిన అనంతరం వరంగల్ కోర్టు ఏజీపీగా సోమవారం చార్జి తీసుకున్నారు.ఈ పదవిలో అమృత రావు మూడేళ్ల పాటు తమ సేవలు అందిస్తారు.తన నియామకానికి సహకరించిన మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వర్ధన్నపేట అధికార కాంగ్రెస్ ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ ముదాసిర్ ఖయ్యూం, కన్వీనర్ పిల్లి కార్తీక్, వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొక్కొండ రమేష్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ లకు అమృత రావు కృతజ్ఞతలు తెలిపారు.



# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం.!

## ప్రమాదకరంగా మట్టి కుప్ప పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ అధికారులు

తాడ్వాయి సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి హరిత హోటల్ దాటిన తర్వాత కూత వేటు దూరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జాతీయ రహదారి పక్కన వరదలతో రోడ్డు వరద కోతకు గురైనది. దాన్ని పూడ్చేందుకు ఇటీవల పది రోజుల క్రితం మొరం కుప్ప పోశారు.కానీ దాన్ని చదును చేయకపోవడంతో నిత్యం హన్మకొండ నుంచి ఎటునాగారం వైపు





ఎటూర్ నగర్ నుంచి హనుమకొండ వైపు వెళ్లే వాహనదారులు ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న మొరం కుప్పకు వాహనాలు తాకి కింద పడిపోతే ప్రమాదానికి బాధ్యులు ఎవరని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వందలాది వాహనాలు వెళుతుండడంతో దుమ్ము సైతం లేసి కంటిలో పడుతుందని ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఆర్ అండ్ బి శాఖ అధికారుల పనితీరు ఏందో అర్థమవుతుంది.దీనిపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదంలో గాయపడి చనిపోతే బాధ్యులు ఎవరని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మొరం కుప్ప ను పూడ్చివేయాలని కోరుతున్నారు.

# నూతన మైసూర్ బేకరి ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



రేగొండ, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన సోమవారం మైసూర్ బేకరి, స్వీట్స్ షాప్ నూతన బ్రాంచ్ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల ప్రజలకు నాణ్యమైన స్వీట్స్ అందించడం ద్వారా వ్యాపారం అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. షాప్ యజమానీ మునిస్వామి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, పాక్స్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, నాయకులు నాయినేని సంపత్ రావు, పున్నం రవి, రవీందర్ రావు, తిరుపతి, బ్రహ్మం, సాబీర్ అలీ, భద్రయ్య, వెంకటస్వామి, సుదర్శన్, రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట మహేందర్ గారి మృతి

జెడి మల్లంపల్లి సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య : జెడి మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటమహేందర్ గారు అనారోగ్య కారణాలతో మరణించగా వారి భౌతిక కాయానికి మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు పూలమాలవేసినివాళులు అర్పించారు మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకులఅశోక్ గారి సూచనల మేరకు తోట మహేందర్ గారి మరణం కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక సీనియర్ నాయకుల్ని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ మరియు సీతక్క గారు అండగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు



పాల్గొన్నారు

# బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అక్రమ అరెస్ట్




పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు

కాటారం, సెప్టెంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల బీఆర్ ఎస్ పార్టీ మండల ఇన్చార్జి జోడు శ్రీనివాసును పోలీసులు అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టును ఖండిస్తూ కాటారం పోలీస్ స్టేషన్ ముందు బి ఆర్ ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జోడు శ్రీనును అన్యాయంగా అక్రమ అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు .పోలీస్ స్టేషన్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చుకుంటున్నారని విమర్శించారు. మంథని నియోజకవర్గంలోని పోలీసులు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసుకొని డ్యూటీలు చేయడమే తక్కువ అయిందని అన్నారు.

పోలీసులు ఆందోళనకారులను పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, జక్కు శ్రావణ్, రామిళ్ళ రాజు, రాజబాబు, లక్ష్మీ చౌదరి, వంగల రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ విడుదల కావడంతో గ్రామాల్లో ఎన్నికల వ్యూహాలు

### రిజర్వేషన్లతో తారుమారు అవుతున్న అభ్యర్థులు


### జిల్లా వ్యాప్తంగా మొదటగా

### పసర సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించిన సిపిఎం

గోవిందరావుపేట, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య): గత కొంతకాలంగా ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడం, ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ సైతం వెలువడటంతో గ్రామాల్లో బతుకమ్మ, దసరా సంబరాలతో పాటు స్థానిక పంచాయతీల సంబరాలు ఆరంభమయ్యాయి. అయితే రిజర్వేషన్ల పుణ్యమా అని జెడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలలో పోటీ చేయాలని ఆశించిన అభ్యర్థులకు ఈ రిజర్వేషన్లతో బంగపాటు తప్పలేదు. రిజర్వేషన్ల వల్ల పోటీ చేసే స్థానాలు అభ్యర్థులు, పురుషుల స్థానంలో స్త్రీలు బరిలో నిలవల్సి వస్తుంది. రిజర్వేషన్లు, ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అభ్యర్థుల వేటలో ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ నిలిచేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి చెపుతున్నారు. ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న బిఆర్ఎస్ స్థానిక నాయకత్వ లోపం వల్ల స్థానిక ఎన్నికల పోటీలో నిలవాలనుకునే అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబులు రెండు వర్గాలుగా జిల్లాలో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో ఎక్కడ మాజీ జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఫోటోలు పెట్టడం లేదని నాగజ్యోతి వర్గీయులు ఆరోపిస్తుండగా ఇటీవల ఏటురునాగారంలో ఏర్పాటు చేసిన జాబు మేళాలో బడే నాగజ్యోతికి ప్రచారంలో ఎక్కడ స్థానం కల్పించకుండా తమని దూరం చేస్తున్నారంటూ నాగజ్యోతి వర్గీయులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో



మండలంలో పార్టీ భవిష్యత్తు అగమ్య గోచరంగానే మారింది. కాగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఒక పస్రా గ్రామంలోని సిపిఎం పార్టీ తమ అభ్యర్థిగా యువకుడైన గొంది రాజేష్ ను సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించింది. పసరా సర్పంచ్ స్థానం ఎస్టి జనరల్ రిజర్వేషన్ కేటాయించగా రాజేష్ అదే సామాజిక వర్గానికి చెందడంతో పాటు ఉన్నత విద్యను అభ్యసించి యువకుడు కావడం సిపిఎం పార్టీకి కలిసి వచ్చే అవకాశం. దీనికి తోడు గత కొంతకాలంగా పస్రా గ్రామంలో సిపిఎం పార్టీ సమస్యలపై ఆందోళన ఉధృతం చేస్తుంది. జిల్లా వ్యాప్తంగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ ను ఫాస్ట్ ట్రాక్ నుండి జిల్లా ప్రజలకు మినహాయింపు ఇవ్వాలంటూ సిపిఎం పార్టీ చేపట్టిన దశలవారి ఆందోళనతో జిల్లాకు చెందిన వాహనదారులకు ఊరట కలిగింది. దానితోపాటు యూరియా సరఫరా పై ఆందోళన చేయడంతో పాటు కోతుల సమస్యను పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ తమ అజెండాను ప్రజలకు చేరవేసింది. ఈ క్రమంలో మండలంలోని పసర గ్రామంలో అధికార కాంగ్రెస్, సిపిఎం పార్టీకి మధ్యనే బలమైన పోటీ అని ప్రచారం సాగుతుంది. తమ అభ్యర్థిని ముందస్తుగా ప్రకటించి సిపిఎం పార్టీ తమ సత్తాను ఈ ఎన్నికల్లో చాటి చెప్పేందుకు ఆసక్తిగా ఉంది. కాగా అధికార పార్టీ తమ వ్యూహాలతో మండలంలో ఎన్ని స్థానాలను దక్కించుకుంటారు వేచి చూడాల్సిందే.



## ఘనంగా దుర్గా మాత కు పూజలు

### సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం



గణపురం రూరల్ సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య: గణ పురంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎనిమిదవ రోజు ఘనంగా జరిగాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భా గంగా 8 వ రోజు సోమవా రం దుర్గామాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు అనంతరం దుర్గామాత సరస్వతీ దేవి అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

## ఆర్టీసీ బస్సు బైక్ ఢీ.. ఒకరి పరిస్థితి విషమం



కాటారం, సెప్టెంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్న దుర్ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మహాదేవపూర్ మార్గమధ్యలో సోమవారం ఆర్టీసీ బస్సు , ఎక్సెల్ బైకు ఎదురెదురుగా ఢీకొన్నాయి. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీ ఎస్ 25 టీ 4668) హైదరాబాదు నుంచి కాళేశ్వరం వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని సబ్ స్టేషన్ పల్లెకు చెందిన మాచర్ల మల్లేశం (65) అనే కూరగాయల చిరు వ్యాపారి కి తీవ్ర గాయాలయ్యాయి. లూన బైక్ బస్సు టైర్ల కిందికి వెళ్లిపోగా నుజ్జు నుజ్జు అయ్యింది. మల్లేశంకు తలకు, భుజాలకు తీవ్ర గాయాలై , రక్తస్రావం జరగగా రోడ్డు అంతా రక్తం తో నిండి పోయింది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని అంబులెన్స్ లో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఎస్ఆర్ఆర్ లక్ష్యం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి**

రాయపర్తి,సెప్టెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండలోని సూర్య తండా గ్రామంలో దసరా,దీపావళి పండుగ ను పురస్కరించుకొని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్, బ్రేవ్ హార్టెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణా స్థాయి కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎటువంటి చెడు వ్యసనాలకు పాల్పడకుండా క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం తోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,ఐత రామ్ చందర్, చిన్నల రాజబాబు, బసబోయిన సుధాకర్, ఎండీ అక్బర్, ఐత కుమార్, ఎండి అశరఫ్ సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, పెద్దోగోని జీవన్, ఉబ్బని మధు, ఐత జంపి, రమాకాంత్, గుండె రాకేష్,మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## రవాణా సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా

# ప్రజాప్రభుత్వం కృషి



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

### రేగొండలో నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన

### రూ.3.70 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలు

రేగొండ, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల కోసం రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో ప్రయాణికుల రాకపోకలు సౌకర్యవంతంగా సాగేందుకు, రూ.3.70 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో నూతన బస్టాండ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేగొండ మండల కేంద్రం... పరకాల, భూపాలపల్లి, ములుగు, చిట్యాల, టేకుమట్ల వంటి పట్టణాలకు కేంద్ర బిందువుగా మారిందని, ప్రతిరోజూ ఇక్కడ నుండి అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, వారి సౌకర్యార్థమే నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టబడిందని తెలిపారు. అదేవిధంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇప్పటివరకు రూ.186 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ చేయగా, ఆర్థిక శాఖ ఆర్టీసీకి రూ.6,210 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ఎమ్మార్వో శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, మండల అధ్యక్షుడు నర్సయ్య, పాక్స్ చైర్మన్ విజ్జన్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ భిక్షపతి, నాయినేని సంపత్ రావు, జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, పున్నం రవి, ఓం ప్రకాష్, శంకర్, మల్లారెడ్డి, గండి తిరుపతి, సుదర్శన్, ఎండి సాబీర్ అలీ, మటూరి తిరుపతి, భద్రయ్య, వీరబ్రహ్మం, భిక్షపతి, కిరణ్, క్రాంతి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాకిళ్లు.. పూలలోగిల్లు

**పుష్పాలనే దేవతగా పూజించే సాంప్రదాయం**

**తెలంగాణ రాష్ట్ర యొక్క ప్రత్యేకత**

**సద్దుల బతుకమ్మ సంబరాలలో**

**చిన్నారులు, మహిళలు**

**వాడవాడలో ఘనంగా సంబరాలు**

కాటారం, సెప్టెంబర్ 29, మేజర్ సూర్య న్యూస్:తెలంగాణ వాకిళ్లు పూల గోళ్ళుగా మారాయి సోమవారం సద్దుల బతుకమ్మను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడైనా దేవతలను పుష్పాలతో పూజిస్తారు. కానీ పుష్పాలనే దేవతలగా పూజించి సంప్రదాయం తెలంగాణ రాష్ట్ర యొక్క ప్రత్యేకత. ఇంద్రధ నస్సులోని వర్ణాలు కలిగిన రకరకాల (గానుగ, టేకు, తంగేడు, తామర, బంతి,సీతజడ, చామంతి, గులాబి, మందార) పూలతో అలంకరించిన బతుకమ్మ ఇవాళ జగమేలుతోంది. తెలంగాణ సంస్కృతికి



బతుకమ్మ పండుగ నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. తెలంగాణ సంప్రదాయన్ని విదేశాల్లోనూ పాటిస్తున్నారు. అక్కడ స్థిరపడ్డ మనోళ్లంతా బతుకమ్మ పండగ అం గరంగా వైభవంగా జరుపుకుం టున్నారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ. ఏమేమి కాయప్పునే గౌరమ్మ అంటూ ఒకసారి.. చిత్తూ చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ.. ఒక్కోసి పువ్వేసి సందమామ. .బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మమ్మేలు కోవమ్మ ఉయ్యాలో.. ఇలా బతుకమ్మ పాటలతో ప్రాంతాలు మారుమోగుతున్నాయి. బతుకమ్మ సంబురాలు చివర రోజుకు ఘనంగా నిర్వహించారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో సంబురాలు మొదలయ్యాయి. అప్పటి



నుంచి ప్రతీరోజు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చుతూ నైవేద్యాలు సమర్పించారు మహిళలు. అలాగే బతుకమ్మ చుట్టూ తిరిగి ఆడి పాడారు. ఆపై బతుకమ్మను నిమజ్జనాలు చేయడం నైవేద్యాల పంపకం,వాయినాలు ఇచ్చిపుచ్చుకోవడం జరిగింది. ఇక చివరి రోజు సద్దుల బతుకమ్మ అని పిలుచుకుంటారు. ముందు ఎనిమిది రోజుల బతుకమ్మ వేడుకల కంటే సద్దుల బతుకమ్మను ఎంతో విశేషంగా జరుపుకుంటారు. చాలా పెద్ద పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. అలాగే పసుపుతో తయారు చేసిన గౌరమ్మను బతుకమ్మ వద్ద ఉంచుతారు. ఈరోజు పలు రకాల నైవేద్యాలను సమర్పిస్తారు. ఆశ్వయుజ అష్టమి నాడు సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగలో చివరి రోజు ఎంతో విశిష్టమైంది. ఈ సందర్భంగా పలువురు మహిళలు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు

సూర్య

మంగళవారం 30 సెప్టెంబర్ 2025

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





దంతాలపల్లి, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ గాట్ ల వద్దకు తీసుకువెళ్లి డీజే పాటలతో డ్యాన్సులు,కోలాటాలు వేసి చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి, వాయినాలను పంచుకొని చల్లంగా చూడు బతుకమ్మ తల్లి అంటూ ఇంటికి తిరిగి వచ్చారు.కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి ప్రమీల దంతాలపల్లి లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం హర్షణీయం

## - బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

హనుమకొండ, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం పట్ల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ ఇచ్చి రెండు విడతలలో అక్టోబరు 23న, 27న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడుతలలో అక్టోబర్ 31 నవంబర్ 4 నవంబర్ 8 తేదీలలో జరపనున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు అదే రోజు ప్రకటిస్తారని ,జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ఫలితాలు నవంబర్ 11న ప్రకటిస్తారని ఆ షెడ్యూల్లో తెలిపారన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తే దానిని రద్దు చేయాలని హైకోర్టు లో వేసిన పిటిషన్ పై ఇరువైపులా వాదనలు విని అక్టోబర్ 8వ తేదీన తిరిగి విచారిస్తామని చెప్పడం జరిగిందన్నారు. తరతరాలుగా అన్యాయానికి గురైన బీసీలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం 42 శాతం అయినా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటే దానిని అగ్ర వర్ణాలకు చెందిన కొందరు వ్యతిరేకించడం మహాదారుణమన్నారు. ఆరు శాతం కూడా లేని అగ్రవర్ణ పేదలకు10 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కలిపిస్తే దానికి వ్యతిరేకంగా బీసీలు పోలేదన్నారు .బీసీలు న్యాయంగా రావాల్సిన వాటా కోసం పోరాడుతుంటే సహకరించాల్సింది పోయి వారికి అన్యాయాన్ని తలపెట్టడం సహించరానిదన్నారు.ఏ రాజకీయ పార్టీ, ఏ సంస్థ అయినా బీసీల ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరిస్తే బీసీ ద్రోహులుగా మిగులుతారని వారికి తగిన ప్రతిఘటన తప్పదని వెంకట్రాములు హెచ్చరించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం హర్షణీయం



## - బీసీ హక్కుల సాధన సమితి మండల సుంకర్ నేని కోటేశ్వర్

కొడకండ్ల, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం పట్ల బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు సుంకరనేని కోటేశ్వర్ ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ ఇచ్చి రెండు విడతలలో అక్టోబరు 23న, 27న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడుతలలో అక్టోబర్ 31 నవంబర్ 4 నవంబర్ 8 తేదీలలో జరపనున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు అదే రోజు ప్రకటిస్తారని ,జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ఫలితాలు నవంబర్ 11న ప్రకటిస్తారని ఆ షెడ్యూల్లో తెలిపారన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తే దానిని రద్దు చేయాలని హైకోర్టు లో వేసిన పిటిషన్ పై ఇరువైపులా వాదనలు విని అక్టోబర్ 8వ తేదీన తిరిగి విచారిస్తామని చెప్పడం జరిగిందన్నారు. తరతరాలుగా అన్యాయానికి గురైన బీసీలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం 42 శాతం అయినా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటే దానిని అగ్ర వర్ణాలకు చెందిన కొందరు వ్యతిరేకించడం మహాదారుణమన్నారు. ఆరు శాతం కూడా లేని అగ్రవర్ణ పేదలకు10 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కలిపిస్తే దానికి వ్యతిరేకంగా బీసీలు పోలేదన్నారు .బీసీలు న్యాయంగా రావాల్సిన వాటా కోసం పోరాడుతుంటే సహకరించాల్సింది పోయి వారికి అన్యాయాన్ని తలపెట్టడం సహించరానిదన్నారు.ఏ రాజకీయ పార్టీ, ఏ సంస్థ అయినా బీసీల ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరిస్తే బీసీ ద్రోహులుగా మిగులుతారని వారికి తగిన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

# ఘనంగా మట్టెడ ప్రసాద్ వర్ధంతి వేడుకలు



హసన్పర్తి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య). బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు మట్టెడ ప్రసాద్ వర్ధంతి వేడుకలు సోమవారం హసన్పర్తి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భం పురస్కరించుకొని శివ రచన నర్సింగ్ హెూమ్, హసన్పర్తి సెంటర్లో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. మట్టెడ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 66వ డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర బిజెపి కార్యదర్శి గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.. మట్టెడ ప్రసాద్ భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని అన్నారు. ప్రసాద్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ తాళ్ల శ్యామ్, మండల అధ్యక్షులు మారం తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, కార్యదర్శిలు దాది మధుసూదన్, దాట్ల సునీల్, నాయకులు చెకిలం రాజేశ్వరరావు, మట్టెడ సుమన్, ఇమ్మడి కరుణాకర్, గడిపి సుమన్, బీజేవైఎం నాయకులు కుంబర్కర్ సాయి, కుటుంబ సభ్యులు మట్టెడ యుగంధర్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దసరా ఉత్సవాలకు 5000 రూపాయలను అందించిన వాంకుడోత్ కటార్ సింగ్



గూడూరు సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం రోజున బారాస పార్టీ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ మండల కేంద్రంలో జరుగు దసరా ఉత్సవాలకు 5000 రూపాయలు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పింగిల శ్రీనివాస్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం,మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ , గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య పాల్గొన్నారు.

# గ్రూప్-2 లో సత్తాచాటిన ఏటూరునాగారం కుర్రాడు



ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ గ్రూప్-2 లో సత్తాచాటిన ఏటూరునాగారం మండలంలోని శంకరజూ పల్లి గ్రామానికి చెందిన కుర్రాడు. తాటిపల్లి నేతాజీ సత్తా చాటారు. ఆదివారం వెలువడిన ఫలితాల్లో 397వ ర్యాంక్ తో కాళేశ్వరం జోన్ 01 లో డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ కొడుకును చదివించారు. కాగా కష్టపడి చదివి వ్యవసాయ కూలి కుటుంబంలో నుండి. ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడంతో. తల్లిదండ్రులు గ్రామ పెద్దలు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# నిరుపేదలకు అండగా నిలుస్తున్నకోడూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య ): బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు మరియు మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ మరో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు యాప చెట్టు బాలయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి నేనున్నానని మనోధైర్యం నింపి ఆర్థిక సాయం గా 5000 ఐదు వేల రూపాయలు అందించారు రానున్న రోజుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు కుల సంఘం నాయకులు శివకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, యాప చెట్టు ఆగయ్య, ఇటుకల అంబదాసు, ఇటికాల అభినయ్, పట్నం రాజయ్య, నడిమింటి బాలయ్య, నడిమింటి అంజయ్య, యాపశట్టు స్వామి, ఓరుగంటి ఐలయ్య పాల్గొన్నారు.

# రోడ్లపై గుంతలను పూడ్చివేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29మేజర్ న్యూస్: ఏటూరునాగారం మండల కేంద్రంలోని లక్ష్మణ్ బాబు ఇంటి ముందు ముత్యాలమ్మ గుడి ముందు రహదారులు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళా సోదరీమణుల కోసం రోడ్డు మీద గుంతలు ట్రాక్టర్ తో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు. పూడ్చి వేయడం జరిగింది. గత కొంతకాలంగా ఈ రహదారి పూర్తిగా గుంతల మయమై రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. నేడుముందస్తుగాబతుకమ్మ వేడుకలు సందర్భంగా మహిళలు ఇబ్బందులు పడకూడదని ముందస్తుగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు దగ్గరుండి రోడ్ల పై గుంతలను పూడ్చివేశారు. గుంతలను పూడ్చడంతో గ్రామస్తులు నాయకులను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు. నాయకులు ముక్కెర లాలయ్య. వావిలాల చిన్న ఎల్లయ్య. మడుగూరి ప్రసాద్. రాములాల్. గంపల శివకుమార్. కర్ల తరుణ్. గౌస్ పాషా. పాల్గొన్నారు



# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి



ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేసే దారిని, సోమవారం ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారులతో డోజర్ తో శుభ్రం చేశారు. బతుకమ్మ ఆడుతున్న మహిళలు ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోనీ పరిసరాలు మొత్తం శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు. నాయకులు గౌస్. వావిలాల చిన్న ఎల్లయ్య. ముక్కెర లాలయ. గంపల శివకుమార్. పోలబోయిన గోపాల్. సర్వ అక్షిత్ కుమార్. సాయి. కర్ల తరుణ్. చోళం వికాస్. గ్రామపంచాయతీ అధికారులు. సర్వ వెంకన్న. చిదురాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



కమలాపూర్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :- మండల కేంద్రం తో పాటు మండలం లోని అన్ని గ్రామాల్లో సోమవారం బతుకమ్మ పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మ ను భక్తి శ్రద్ధలతో కనుల పండువగా జరుపుకున్నారు. ఉదయం లేచి తీరొక్క పూలను సేకరించి బతుకమ్మ ను పేర్చి ఘనంగా పండుగ జరుపుకున్నారు. చెరువు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు పాల్గొన్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో బతుకమ్మ ఆడారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ అని ప్రజలందరూ సంతోషంగా ఈ వేడుకలను నిర్వహించుకోవాలని బతుకమ్మను నీటిలో వదిలేటప్పుడు మహిళలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనంతరం దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్, పోడేటి భిక్షపతి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు





ఆత్మకూరు, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల కేంద్రం సహా మండలంలోని అన్ని గ్రామాలు పూల పండుగ ఉత్సాహంతో ముస్తాబయ్యాయి. సోమవారం తిరుమలగిరి, గూడెప్పాడు, చౌళ్ళపల్లి, కామారం, అక్కంపేట, అగ్రంపాడు, పెంచికలపేట, పెద్దాపురం, లింగమడుగుపల్లి, నాగయ్యపల్లి, నీరుకుళ్ళ, హౌస్ బుజుర్గు, కటాక్షపురం, మల్లపేట, కొత్తగట్టు తదితర గ్రామాలలో వయస్సుతో తేడా లేకుండా మహిళలు, పిల్లలు, యువతులు, వృద్ధులు బతుకమ్మలతో నిండిన ఊరంతా పూల వేదికగా మారింది.పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, బతుకమ్మలను నెత్తిన మోసుకుంటూ ఊరంతా సంబర వాతావరణం అలరించింది. ఆడపడుచుల జాతరగా పేరుగాంచిన బతుకమ్మ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ ఉత్సాహంతో జరుపుకోవడం విశేషం.గ్రామాలన్నీ వెలుగులతో, రంగురంగుల అలంకరణలతో కళకళలాడగా, బతుకమ్మ ఆడే స్త్రీల హర్షధ్వానాలతో వాతావరణం మార్మోగింది. సాంప్రదాయం, ఆచారం, సాంస్కృతిక వైభవం కలిసిన ఈ బతుకమ్మ వేడుకలు ఆత్మకూరు మండలాన్ని పూల తోటగా మార్చాయి.

# జర్నలిస్ట్ కుటుంబానికి అండగా కొత్తగూడ ఐజేయూమండల కమిటీ



కొత్తగూడ సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం జనం సాక్షి పాత్రికేయుడు, ఐజేయు జిల్లా నాయకుడు శెట్టి పరశురాములు వారి సతీమణి మౌనిక (పల్లవి) ఎంగిలిపూల బతుకమ్మ నాడు బతుకమ్మ ఆడుతూ గుండెపోటుతో మృతిచెందారు.టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ పక్షాన సోమ వారం రోజున పరశురాములు కుటుంబానికి పరామర్శించి, ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించడంతోపాటు 150( క్వింట యాభై ) కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్ .కె .సల్మాన్,పాషా,మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జసునీల్, రాజు కుమార్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కొడకండ్ల,సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ (సూర్య ) కొడకండ్ల మండల కేంద్రంలో సోమవారం బతుకమ్మ పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మ ను భక్తి శ్రద్ధలతో కనుల పండువగా జరుపుకున్నారు. ఉదయం లేచి తీరొక్క పూలను సేకరించి బతుకమ్మ ను పేర్చి ఘనంగా పండుగ జరుపుకున్నారు. చెరువు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్ ఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో బతుకమ్మ ఆడారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ అని ప్రజలందరూ సంతోషంగా ఈ వేడుకలను నిర్వహించుకోవాలని బతుకమ్మను నీటిలో వదిలేటప్పుడు మహిళలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనంతరం దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక "బతుకమ్మ" పండగ

- పూలను పూజించే ఆడపడుచుల అతిపెద్ద పండుగ
- పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా, మల్లొచ్చే యేడుకు మళ్ళీ రావమ్మా
- ఎంగిలిపూల అమావాస్యతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసింది



పెద్దవంగర, సెప్టెంబర్ 29, (సూర్య న్యూస్) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని చెప్పవచ్చు.సృష్టిలో పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ప్రసిద్ధి., పూలను ఆరాధ్య దైవంగా కొలుచుకుంటూ ఆడపడుచులందరూ ఎంతో పవిత్రతో తొమ్మిది రోజులు జరుపుకునే ఏకైక ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ అని పెద్దలు చెప్తారు. దేవీ నవరాత్రులకు ఒక్కరోజు ముందు అనగా అమావాస్యతో మొదలై 9 రోజులు సద్దుల బతుకమ్మతో పండుగ ముగిసింది. రాష్ట్రంలో ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాలలోని ఆడపడుచులందరూ తీరొక్క రంగు పూలను పేర్చి బతుకమ్మగా మార్చి, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ డీజే పాటలతో ఆటపాటల నడుమ బతుకమ్మ పండుగ మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగిసింది. సద్దుల బతుకమ్మకు గౌరమ్మకు సద్ది కట్టి ఎంతో పవిత్రతతో ప్రసాదంగా ముద్దలను పెడతారు. పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా మళ్ళీ వచ్చే యేడు మళ్లీ రావమ్మా అంటూ గ్రామాలలో ఉన్న చెరువులలో బతుకమ్మను సాగనంపారు. పెద్దవంగర మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ పండుగ కార్యక్రమంలో మహిళ ప్రజా ప్రతినిధులు, మహిళా మణులు, నాయకులు పాల్గొన్నారు.





# డైలీవేజ్ వర్కర్ల సమస్య వెంటనే పరిష్కరించాలి

- 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న స్పందించని ప్రభుత్వం
- దసరా పండుగకు పస్తుల్లో ఉండాలా
- జీవో నెంబర్ 64లో రద్దు చేయాలి ఔట్సోర్సింగ్‌లోకి మార్చొద్దు
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి.

ఏటూరు నాగారం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలో డైలీ వైజ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మె 18వ రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ కృష్ణారెడ్డి మాట్లాడారు. వర్కర్లు గత 18 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. వర్కర్లు గత 18 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే వారి యొక్క ప్రధానమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఒకపక్క గత ఎనిమిది నెలల నుంచి జీతాలు లేక కుటుంబం గడవలేక తీవ్రమైన ఇబ్బంది పడతా ఉంటే మరోపక్క వస్తున్న వేతనాలను తగ్గిస్తూ జీవో నెంబర్ 64ను తీసుకురావడం దుర్మార్గం అని అన్నారు. 8 నెలల జీతాలు రాక కార్మికులు పండుగ పూట పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు తగ్గించి తెచ్చిన జీవోను రద్దు చేస్తూ పాత పద్ధతిలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పేరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగాలే తప్ప వస్తున్న వేతనాలని తగ్గిస్తూ జీవోలు తీసుకురావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరి సమస్యలు పరిష్కారం అవుతాయని గత ప్రభుత్వము కార్మికులకు అన్యాయం చేసిందని మేము వస్తే అందరికీ న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని అన్నారు. డైలీ వేర్ వర్కర్ల ప్రధానమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, ఎండి దావూద్, పొదిళ్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్ ,చిరంజీవి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.




# పెరుగుతున్న గోదావరి ప్రవాహం

- రామన్నగూడెం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ ఏటూర్ నాగారం మండలంలో రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద మొదటి హెచ్చరిక. అధికారులు జారీ చేయడం జరిగింది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో ఆదివారం సాయంత్రం 14.87 మీటర్లకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రమాద కరమైన ప్రాంతాలను పరిశీలించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ రాజ్ కుమార్. ట్రైనింగ్ ఎస్ ఐ నరేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వ అక్షిత్ కుమార్. పోలబోయిన గోపాల్. గంపల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తల్లి విగ్రహా ఆవిష్కరణ

## విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

## విగ్రహ దాత జాటోత్ అరుణ-హరిచంద్ కు ఘన సన్మానం



ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని బంగారు కత్వ చెరువు కట్ట వద్ద విగ్రహ దాత జాటోత్ అరుణ హరిచంద్ ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని సోమవారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఘనంగా ఆవిష్కరించారు. సుమారు లక్ష రూపాయలు వెచ్చించి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ఇనుగుర్తి మాల సంఘం సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జాటోత్ అరుణ-హరిచంద్ దంపతులను శాలువాతో సత్కరించి మెమెంటో అందించారు. అనంతరం నారబోయిన రమేష్ అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, బానోతు రామన్న, మాజీ ఎంపిటిసి పింగిలి శ్రీనివాస్,దీకొండ వెంకన్న, బేతమల్ల చంద్రయ్య, బొబ్బిలి మహేందర్,108 వెంకన్న, ఆర్ అండ్ బి రిటైర్డ్ ఉద్యోగి నాగెల్లి బిక్షం, నాగెల్లి సుధీర్, ప్రభాకర్,మాల సంఘం సభ్యులు,కులస్తులు,ఆడపడుచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు





చెన్నారావుపేట సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రం తో పాటు మండలం లోని అన్ని గ్రామాల్లో సోమవారం బతుకమ్మ పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మ ను భక్తి శ్రద్దలతో కనుల పండువగా జరుపుకున్నారు. ఉదయం లేచి తీరొక్క పూలను సేకరించి బతుకమ్మ ను పేర్చి చెరువుల వద్దకు వెళ్లి డీజే లతో డబ్బు చప్పులతో చప్పట్లు కొడుతూ,బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా పండుగ జరుపుకున్నారు. చెరువుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక "బతుకమ్మ" పండగ

- పూలను పూజించే ఆడపడుచుల అతిపెద్ద పండుగ,
- పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా, మల్లొచ్చే యేడుకు మళ్ళీ రావమ్మా
- ఎంగిలిపూల అమావాస్యతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసింది

కొడకండ్ల,సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని చెప్పవచ్చు.సృష్టిలో పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ప్రసిద్ధి., పూలను ఆరాధ్య దైవంగా కొలుచుకుంటూ ఆడపడుచులందరూ ఎంతో పవిత్రతో తొమ్మిది రోజులు జరుపుకునే ఏకైక ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ అని పెద్దలు చెప్తారు. దేవీ నవరాత్రులకు ఒక్కరోజు ముందు అనగా అమావాస్యతో మొదలై



తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మతో పండుగ ముగిసింది. రాష్ట్రంలో ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ.రామవరం గ్రామాలలోని ఆడపడుచులందరూ తీరొక్క రంగు పూలను పేర్చి బతుకమ్మగా మార్చి, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ డీజే పాటలతో ఆటపాటల నడుమ బతుకమ్మ పండుగ మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగిసింది. సద్దుల బతుకమ్మకు గౌరమ్మకు సద్ది కట్టి ఎంతో పవిత్రతతో ప్రసాదంగా ముద్దలను పెడతారు.పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా మళ్ళీ వచ్చే యేడు మళ్లీ రావమ్మా అంటూ గ్రామాలలో ఉన్న చెరువులలో బతుకమ్మను సాగనంపారు. కొడకండ్ల మండలంలోనీ రామవరం గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ పండుగ కార్యక్రమంలో మహిళ ప్రజా ప్రతినిధులు, మహిళా మణులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీబిని అంతం చేయడమే లక్ష్యం



గార్ల సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్( సూర్య ) మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో దాతల సహకారం తో 29 మంది క్షయ వ్యాధి గ్రాస్థులకు పోషకహర కిట్లను అందించారు.ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. శివ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్.విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడుతూ మంచి ఆహారం తీసుకుంటే టీబీ ని అంతం చెయ్యవచ్చు అని సూచించారు వ్యాధి గ్రాస్తులు పంపిణీ చేసిన ఆహార సక్రమంగా ఉపయోగించుకోవాలని చూచించారు.పేదల ఆరోగ్యం కోసం సమాజ సంక్షేమం కోసం పోషకాహార కిట్లను అందించిన దాతలు మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఫర్టిలైజర్ అండ్ ఫస్ట్ సైడ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగాల ఉమేష్ యాదవ్ సభ్యులు గార్ల ఎస్ హెచ్ ఓ ఎస్.కె రియాజ్ పాషా అల్లా సాంబాశివరావ్ రావూరి వెంకట్రావు ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో హెల్త్ ఎక్సటెంక్షన్ ఆఫీసర్ శ్రీహరి టి బి నోడల్ సూపెర్వైసోర్ జె వి ఆర్ అచ్చు నవీన్ కుమార్ సుబర్వైసోర్స్ జ్యోతి విజయలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ ప్రేమ్ కుమార్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ జయరాం పి పి యం కోఆర్డినేటర్ అశోక్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.


# డబ్బు, మద్యం పంచకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి


నల్లబెల్లి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ నోట్లు మద్యం పంచే వారిని ఓటర్లు తిరస్కరించాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులు,స్వతంత్ర్య అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఓటర్లకు డబ్బులు మద్యం పంచి ఓటర్లను మభ్యపెట్టే హీనమైన సంస్కృతిని విడనాడాలని పోటీ చేసే అభ్యర్థులకు కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన నల్లబెల్లి లోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆయా గ్రామాలలోని ప్రజల సమస్యలను సాధ్యమైనంత మేరకు పరిష్కరించడానికి, ప్రజల తరపున ప్రభుత్వ ఉన్నత అధికారులకు చట్టసభలలోని ప్రజా ప్రతినిధులతో చర్చించడానికి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి వారధిగా ఉపయోగపడే విధంగా సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి పదవులను ఉపయోగించవలసిన బాధ్యత గెలుపొందిన అభ్యర్థుల పైన ఉందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కానప్పుడు ప్రజలతో వెన్నంటి ఉండి ప్రజలను కలుపుకొని సమస్యల సాధనకు అవసరమైతే ఉద్యమాలు రూపొందించవలసిన అవసరం ఉంది అన్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు డ్రైనేజీ విద్యుత్ దీపాలు పచ్చదనం పరిశుభ్రత తో పాటు గ్రామంలోని విద్య వైద్యం లాంటి అన్ని విషయాలను స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఈజీఎస్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఈ ఆర్ టి పి నిధులను దుర్వినియోగం కాకుండా ఆయా గ్రామాల అభివృద్ధికి నిస్వార్ధంగా నిజాయితీగా ఖర్చు చేయాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలదే అన్నారు. చివరకు స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలంటే అన్ని పార్టీలలోని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలలోని పేద మధ్యతరగతి యువతీ యువకులే కాదు ఆఖరికి ఓసీలు కూడా తమ ఆస్తిపాస్తులు అమ్ముకొని స్థానిక సర్పంచి పదవికి లేదా ఎంపీటీసీకి 20 నుంచి 30 లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి దాపరించడానికి కారణం స్థానిక నాయకత్వం అవలంబించిన విధానాలే కారణం అన్నారు. ఓటమి చెందిన అభ్యర్థులు తను కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవడంతో ఆ కుటుంబాలు దివాలా తీస్తున్నాయన్నారు. కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు .దీనంతటికీ కారణం ఓట్లను నోట్లతో కొనుగోలు చేయాలి అనే ఒక చెడ్డ సాంప్రదాయాన్ని నెలకొల్పిన పాపమే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను ఓడిన అభ్యర్థులను వెంటాడుతున్నది. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయాలనుకొనే యువతీ యువకులను గుర్తించి విజ్ఞులైన ఓటర్లు సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిగా గెలిపించుకోవాలన్నారు. ఎలాగైనా గెలవాలని నోట్లను ఎరగా చూపే అభ్యర్థులను ఆయా పార్టీలను తిరస్కరించాలని రాజకీయాలకి అతీతంగా నీతి నిజాయితీతో స్వచ్ఛమైన పాలన చేసే వారికి మాత్రమే ఓటర్లు చేయూతనివ్వాలన్నారు. రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన రాజకీయాలకు పెద్దపీట వేయాలనీ ఓట్లను సరుకుగా మార్చే దుర్నీతి రద్దు చేయాలని ఓటర్లకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలనీ భావించే వారికి బీసీ హక్కుల సాధన సమితి అండగా ఉంటుందన్నారు.భౌతిక పరిస్థితిని గమనించి నర్సంపేట ప్రస్తుత మరియు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు స్వచ్ఛమైన పాలన చేసే విధంగా,నోట్లు పంపిణి చేయకుండా ,మార్పు తీసుకురావడానికి ,ఈ ఎన్నికలలో తమ తమ పార్టీ అభ్యర్థులకు దిశ నిర్దేశం చేయాలని, విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ చీకటి ప్రకాష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పరికి కోర్నేలు, మాజీ ఎంపిటీసి వైనాల వీరాస్వామి, నాగెల్లి శ్రీనివాస్,బొడిగె సమ్మయ్య పొన్నాల మహిపాల్ .కోల లింగయ్య, భూస కుమారస్వామి పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







గూడూరు, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాకాల వాగు బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రాంతానికి మహిళలు తీరొక్క పూలతో తయారుచేసిన బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ పాటలతో డ్యాన్సులు,కోలాటాలు వేసి బతుకమ్మలను పాకాల వాగులో నిమజ్జనం చేసి, వాయినాలను పంచుకొని చల్లంగా చూడు బతుకమ్మ తల్లి అంటూ ఇంటికి తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక "బతుకమ్మ" పండగ

**-పూలను పూజించే ఆడపడుచుల అతిపెద్ద పండుగ**
**-పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా, మల్లోచ్చే యేడుకు మళ్ళీ రావమ్మా**
**-ఎంగిలిపూల అమావాస్యతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసింది**



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని చెప్పవచ్చు.సృష్టిలో పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ప్రసిద్ధి., పూలను ఆరాధ్య దైవంగా కొలుచుకుంటూ ఆడపడుచులందరూ ఎంతో పవిత్రతో తొమ్మిది రోజులు జరుపుకునే ఏకైక ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ అని పెద్దలు చెప్తారు. దేవీ నవరాత్రులకు ఒక్కరోజు ముందు అనగా అమావాస్యతో మొదలై 9 రోజులు సద్దుల బతుకమ్మతో పండుగ ముగిసింది. రాష్ట్రంలో ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ.పాలకుర్తి మండల కేంద్రం మరియు మండలంలోని అన్ని గ్రామాలలోని ఆడపడుచులందరూ తీరొక్క రంగు పూలను పేర్చి బతుకమ్మగా మార్చి, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ డీజే పాటలతో ఆటపాటల నడుమ బతుకమ్మ పండుగ మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగిసింది. సద్దుల బతుకమ్మకు గౌరమ్మకు సద్ది కట్టి ఎంతో పవిత్రతతో ప్రసాదంగా ముద్దలను పెడతారు.పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా మళ్ళీ వచ్చే యేడు మళ్లీ రావమ్మా అంటూ గ్రామాలలో ఉన్న చెరువులలో బతుకమ్మను సాగనంపారు. పాలకుర్తి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ పండుగ కార్యక్రమంలో మహిళ ప్రజా ప్రతినిధులు, మహిళా మణులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**- తెలుగు యువత మండల పార్టీ అధ్యక్షుడు వృకోధర్ రెడ్డి**
**- ఎంపీటీసీ,జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో పోటీకి సై**

లింగాలఘనపురం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలో తేలుగుదేశం పార్టీ మండల సమావేశం శేఖర్ గుప్తా ఇంటి ఆవరణలో మండల టిడిపి కార్యాలయం ఏర్పాటు.ఇట్టి సమావేశానికి తెలుగు యువత మండల అధ్యక్షులు జనగామ వృకోధర్ రేడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు సంస్థ గత ఎన్నికల్లో ఎన్ని గ్రామాల్లో యం పి టి సి మరియు సర్పంచ్ లుగా టిడిపి పార్టీ పొటిచేయుటకు ముందుకు వస్తున్నారో వచ్చే నెల 5వ తారికు వరకు గ్రామస్థాయి నుండి లిస్టు తయారు చేసి ఆదివారం 5 తేదీ న మండల సమావేశంలో చర్చించి ఫైనల్ లిస్టు తెలంగాణ తేలుగు దేశం పార్టీ కార్యలయంకు అధిష్టానం ఆదేశానుసారం తో ముందుకు వేళ్ళేందుకు ఈనాటి సమావేశం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు కోడితల శేఖర్ గుప్తా,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మొత్కుపల్లి చంద్రశేఖర్, మండల కార్యదర్శి బర్ల గిరిబాబు, తెలుగు యువత మండల అధ్యక్షులు కామిడీ రాజా శేఖర్ రెడ్డి, మండల కార్యవర్గం సభ్యులు ఘట్టగల్ల విష్ణు,యాకూబ్, టిడిపి గ్రామ శాఖ అధికార ప్రతినిధి కందుల అక్షిత్, సోషల్ మీడియా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.






## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూరు సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు 2005 2006 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జి ఎస్ ఆర్ గార్డెన్ ఆత్మకూరులో నిర్వహించుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలిసిన సందర్భంగా అత్యంత సంతోషంగా పూర్వ విద్యార్థుల మరియు ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు.. సభ ఆరంభంలో ముందుగా చనిపోయిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంతాపం ప్రకటించి సభ మొదలుపెట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గురువులు వారి అనుభవాలను మరియు విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది.. మా పిల్లలు చాలామంది ఉన్నత స్థానాలలో సెటిల్ అయ్యారని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు హెచ్ఎం వెంకట్రెడ్డి, బిక్షపతి, టి.రామస్వామి, జె, జనార్దన్ రెడ్డి, రమణాచారి, శ్రీనివాస్, అశోక్, హైమావతి, లలిత కుమారి, శోభారాణి, పూర్వ విద్యార్థులు బూర వరుణ్ గౌడ్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రమేష్ ,దేవేందర్, శ్యామ్, కిరణ్, రామరాజు, కంది భవాని, అనిత రాణి, లావణ్య.. తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





తరిగొప్పుల సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం రోజున ఘనంగా జరిగాయి ప్రధాన కూడళ్ల వద్ద దేవాలయాలవద్ద చిన్నారులు మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి కోలాటం గౌరమ్మ పాటలు పాడుతూ భువిమీదికి ఇంద్రధనస్సు వచ్చిందేమో అన్నట్టుగా ఏ కాలనీ మరియు ఏ వాడలో ఎక్కడ చూసినా రంగురంగుల పూలతో బతుకమ్మలు అలంకరించారూ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహం వద్ద మహిళలు బతుకమ్మ ఆడుతుండగా ఎస్సై గుగులోత్ శ్రీదేవి వారితో కలిసి బతుకమ్మ ఆడడంతో మహిళలు తరిగొప్పుల మండల ప్రజలు మాట్లాడుతూ ఇటు విధి నిర్వహణలో తన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తూ మహిళలకు ఎంతో ఇష్టమైన బతుకమ్మ పండుగ ఎస్సై మాతో ఆడడంతో మహిళలందరూ ఎంతో ఆనందించామని వ్యక్తం చేశారు.

## తెలంగాణ అల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా దిలీప్



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ అల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా నూతన అధ్యక్షునిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పోలాస దిలీప్ కుమార్ ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చందర్లాల్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ కమిటీని బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని పలు ప్రైవేట్ స్కూలుకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ

గార్ల సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ ( సూర్య )



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని చెప్పవచ్చు.సృష్టిలో పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ప్రసిద్ధి.పూలను ఆరాధ్య దైవంగా కొలుచుకుంటూ ఆడపడుచులందరూ ఎంతో పవిత్రతో తొమ్మిది రోజులు జరుపుకునే ఏకైక ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ అని పెద్దలు చెప్తారు. దేవీ నవరాత్రులకు ఒక్కరోజు ముందు అనగా అమావాస్యతో మొదలై 9 రోజులు సద్దుల బతుకమ్మతో పండుగ ముగిసింది. రాష్ట్రంలో ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. మండలంలోని అన్ని గ్రామాలలోని ఆడపడుచులందరూ తీరొక్క రంగు పూలను పేర్చి బతుకమ్మగా మార్చి భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ డీజే పాటలతో ఆటపాటల నడుమ బతుకమ్మ పండుగ మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగిసింది. సద్దుల బతుకమ్మకు గౌరమ్మకు సద్ది కట్టి ఎంతో పవిత్రతతో ప్రసాదంగా ముద్దలను పెడతారు.పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా మళ్ళీ వచ్చే యేడు మళ్లీ రావమ్మా అంటూ గ్రామాలలో ఉన్న చెరువులలో బతుకమ్మను సాగనంపారు.గార్ల మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ పండుగ వేడుకల్లో మహిళ ప్రజా ప్రతినిధులు మహిళా మణులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

దేవరుప్పుల సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):






దసరా సెలవుల్లో జమ్మూ కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లిన జనగామ జిల్లా దేవరుప్పల మండలంలో పనిచేసే ఉపాధ్యాయులు బుర్ర రమేష్, శివగారి కిరణ్ కుమార్, గైని శంకర్, దోసపాటి శ్రీనివాస్, పసునూరి సోమరాజు, దేశబోయిన రామన్న, ఉప్పుగల్ల శ్రీనివాస్, సురేష్ మొదలగు ఉపాధ్యాయులు సభ్యులుగా ఉన్న బాలాజీ పరపతి సంఘం నుండి దాదాపు 25 ఉపాధ్యాయ దంపతుల సభ్యులు తెలంగాణ సాంప్రదాయ పండగ బతుకమ్మ పండగను పహల్గంలో కాశ్మీర్ వాసుల ముందు ఆడి పాడారు. జమ్మూ కాశ్మీర్ లో వైష్ణో దేవి ఆలయం, సోన్ మార్గ్ ,గుల్మార్గ్, కార్గిల్ పాయింట్, అమర్నాథ్ పాయింట్ చూసిన అనంతరం సద్దుల బతుకమ్మ రోజైన సోమవారం నాడు పహల్గం సైట్ సీయింగ్ చూసి పహల్గంలోని హొటల్ లో బస చేయవలసి వచ్చింది. సద్దుల బతుకమ్మ రోజు కాబట్టి మన సంప్రదాయం మరిచిపోకుండా జమ్మూ కాశ్మీర్ లో పూచే పువ్వులను సేకరించి బతుకమ్మని తయారు చేసి మన సాంప్రదాయ పండగను పహల్గం వాసులకు పరిచయం చేశారు. ఆసక్తిగా మన దేవరుప్పుల వాసులు ఆడిన బతుకమ్మ ఆటని తిలకించారు. గతంలో పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతిలో అమరులైన మన భారతీయులకు నివాళులు అర్పించి మన తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మను వారికి పరిచయం చేశారు. పహల్గంలో రాత్రి బస అంటే భయపడిన మన తెలంగాణ మహిళలు, తర్వాత ఈ పహల్గాం మన భారత దేశంలో అంతర్భాగం అని మనకి భయం ఎందుకు అని మన సైనికులు మనకు తోడుగా ఉన్నారని ధైర్యంగా ఉండి పహల్గంలో రాత్రి బస చేశారు. ఈ సారి సద్దుల బతుకమ్మను పహల్గాంలోనే సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మన కాశ్మీరం అద్భుతమైన ప్రదేశం అని, భూతల స్వర్గం అని, అందరూ కాశ్మీర్ సందర్శించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఉపాధ్యాయుల సతీమణులు లలిత, రజనీ, ఉమా, రుక్మిణి, శ్రీవాణి, పద్మ, గీతాంజలి, సుహిత, సరిత, జయశ్రీ, వనిత తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి

దేవరుప్పుల సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):



దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు వివిధ రకాలపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ముందు తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కేసి పువ్వేసి చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ%౯% అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయా గ్రామాల్లోని వాగు పరివాహక ప్రాంతాల్లో, చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.

ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్



మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి సంస్కృతిక వారసత్వానికి పత్రిక బతుకమ్మ. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలందరూ ఒకచోట చేరి చప్పట్లతో బతుకమ్మ ఆడారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ అని ప్రకృతిని పూజించే వేడుకని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువత కొనసాగించాలని. డి జై లతో సంస్కృతి నీ నాశనం చేయకుండా ముందు తరాలకు బతుకమ్మ పండుగ విశేషాలు వివరించాలి పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న.చిటమట రఘు. దేవేందర్.గంపల శివకుమార్ వావిలాల చిన్న ఎల్లయ్య. నర్సింహ రావు. సాయి. గోపాల్. హనుమంత్. తదితరులు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)

పాలకుర్తి మండల కేంద్రంలో బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ గీతాలు, పూల బతుకమ్మలతో మండల కేంద్రం పండుగ వాతావరణంలో కళకళలాడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో, పూలతో బతుకమ్మలను అలంకరించి, గీతాలు పాడుతూ జరుపుకోవడం సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, మాజీ ఉప సర్పంచ్ మారం శ్రీనివాస్, ఎండీ యాకుబ్, పన్నీరు వెంకన్న, కామరాపు సునీల్,సలెంద్ర శ్రీనివాస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డిప్యూటీ తహసీల్దార్గా ఎంపికైన ఎస్సై కూటికంటి శివ


- గ్రూప్-2 ఫలితాల్లో 25 ర్యాంకు సాధించిన పాలకుర్తి మండల వాసి
- ప్రజలకు సులభతర సేవలు అందిస్తానని వెల్లడి
- ఆదివారం గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ

పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కూటికంటి శివ డిప్యూటీ తహసీల్దార్గా ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయిలో 25వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం శివ మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విజయం తన తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే లభించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. శివ తల్లిదండ్రులు కూటికంటి లక్ష్మి, వెంకన్న దంపతులు తమ కుమారుడికి నాయబ్ తహసీల్దార్ ఉద్యోగం రావడం అనేది ఆనందకరమైన క్షణం అని న్యూస్టుడేకు తెలిపారు. ఆయన సతీమణి ఉల్లాసిని, తమ్ముడు రంజిత్ వివరాలు చెబుతూ శివ గ్రూప్2 ఉద్యోగం కోసం ఎంతో కష్టపడ్డారని తెలిపారు. దీంతో మహబూబాబాద్ ఎస్పీ రాంనాథ్ కేకన్తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఎస్సై శివకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ మాది మధ్యతరగతి కుటుంబం. నేను చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండేవాడిని. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్నాను. హైదరాబాద్లోని గురునానక్ కాలేజీలో ఈసీఈ(బీటెక్) 2017లో పూర్తి చేశాను. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యా. 2018లో మొదటగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో గ్రేడ్-4 ఉద్యోగం వచ్చింది. దానితో ఆగకుండా ఎస్సైకి ప్రిపేర్ అయ్యా. అదే సమయంలో 2019లో ఆర్పీఎఫ్ ఎస్సై ఉద్యోగం వచ్చింది. కానీ అది కర్ణాటక రాష్ట్రంలో చేయాల్సి రావడంతో చేరలేదు. ఆ తర్వాత గ్రూప్-4, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, వీఆర్వో ఉద్యోగాలు వచ్చాయి. వాటిలోనూ చేరలేదు.2019లో తెలంగాణ పోలీసు శాఖలో సివిల్ ఎస్సై ఉద్యోగం వచ్చింది. నాకు ఇష్టమైన ఉద్యోగం కావడంతో 2020లో ట్రైనింగ్ పూర్తి చేశాను. అనంతరం మొదటగా ట్రైనీ ఎస్సైగా మంచిర్యాల జిల్లా నిల్వాయి, దండేపల్లిలో పని చేశాను. అనంతరం 2022లో మహబూబాబాద్లో టౌన్ ఎస్సైగా ట్రాన్స్ఫర్ వచ్చింది. దీంతో ప్రస్తుతం ఇక్కడా విధులు నిర్వహిస్తున్నాను.

2022లో గ్రూప్-2 ప్రకటన వెలువడటంతో ఉద్యోగానికి సెలవు పెట్టి మరీ ప్రిపేర్ అయ్యాను. ఒకసారి 8 నెలలు ప్రిపేర్ అయిన తర్వాత పరీక్ష వాయిదా పడింది. చాలా బాధపడ్డా. అయినా నిరుత్సాహపడలేదు. మళ్లీ ధృఢ నిశ్చయంతో అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసి పరీక్ష రాశాను. గ్రూప్-2లో 410 మార్కులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 25వ ర్యాంకు సాధించానని ఆయన అన్నారు.



## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 8 వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలోభక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తు లు పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కలగని కమిటీ సభ్యులు అన్నారు. ఈ అన్నప్రసాద వితరణ ఘూత గంగు జ్యోతి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో క్రాంతి యూత్ అధ్యక్షుడు బొద్దున సందీప్,ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, సభ్యులు బండి యాకన్న, బండి కిరణ్,బండి మధు, కమ్మగాని సుధాకర్, పెనుగొండ సోమేశ్వర్, పెండ్లి శోభన్ బాబు,బెల్లి దిలీప్, కమ్మగాని భాను,అక్కినపల్లి ప్రవీణ్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలోని 14వ వార్డ్ ముస్లిం మైనారిటీ కాలనీ అమ్మవారి సన్నిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు దుర్గా మాత ఉత్సవ సమితి కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రాంతానికి మహిళలు తీరొక్క పూలతో తయారుచేసిన బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ పాటలతో డ్యాన్సులు, కోలాటాలు వేసి బతుకమ్మలను పాకాల వాగులో నిమజ్జనం చేసి, వాయినాలను పంచుకొని చల్లంగా చూడు బతుకమ్మ తల్లి అంటూ ఇంటికి తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు గన్ను కార్తీక్, గుగ్గిళ్ళు శ్రీధర్, జెర్రిపోతుల మనోజ్.సామ అనిల్, అసర్ల సుభాష్, అభీ, దేవరాజు, తేజ, చందు, అఖిల్, సంతోష్ రాజ్, నాని, శ్రీకాంత్, సందీప్,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దులబతుకమ్మ సంబరాలు





బచ్చన్నపేట సెప్టెంబర్ 29మేజర్ న్యూస్( సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో భాగంగా బతుకమ్మ పండుగ పురస్కరించు కొని మహిళలు,పిల్లలు వేకువ జాముననే మేల్కొని తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజా మందిరం వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు, పిల్లలు బతుకమ్మలను కుటుంబ సమేతంగా బతుకమ్మలను ఓచోట పేర్చి బతుకమ్మ పాటలు పాడారు, ఈ సందర్భంగా బియ్యం, నువ్వుల పిండితో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం మహిళలు బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసి ఒకరికి ఒకరు పసుపు కుంకుమలతో వాయనం ఇచ్చి పుచ్చుకున్ని చాలా సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భావండ్ల పెళ్లి సంపూర్ణ, కర్రే ఎల్లమ్మ, అల్వాల మల్లమ్మ, గుడ్ల లక్ష్మి, పైసా అన్నపూర్ణ, భారతమ్మ, చిలకమ్మా, గ్రామ పెద్దలు పెంటయ్య, భాస్కర్, అల్వాల రాజు, దినేష్, ఉదయ్, ప్రశాంత్, బాక్సులు తీసుకొద్దాం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా బతుకమ్మ వేడుకలు





దామెర: సూర్య(మేజర్ న్యూస్) దామెర మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన బతుకమ్మ ఉత్సవాలు జరిగాయి. మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి బతుకమ్మ పాటలతో కోలాటాలతో ఆనందంగా పరవశించి పాడుతూ ఆడుకున్నారు. చిన్నపిల్లలు కేరింతలతో తల్లులను లను అనుకరిస్తూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది తగు ఏర్పాటు చేయడంతో చెరువుగట్లు బతుకమ్మ కూడళ్ళు రంగులమయంతో నిండిపోయాయి. చెరువు గట్లన్నీ పూలమయం అయ్యాయి

## ఘనంగా బతుకమ్మ సంబరాలు







జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్: జనగాం పట్టణంలో గుండ్లగడ్డ కిష్ట భావి 28 వార్డ్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు. వార్డ్ మహిళలు పిల్లలు పెద్దలు ప్రతి ఇంటింటి నుంచి తీరక పూలతో బతుకమ్మను తీసుకొని ఆలయం వద్దకు వేచేసి ఒకటేసి పువ్వువేసి చందమామ అంటూ ఆడపడుచుల ఆటపాటల కోలాటాలతో సంబరాలతో చేతుల చప్పట్లతో టపాకాయలతో సంబరాలు అంబరాన్ని అనిపించాయి రంగురంగుల తీరక పువ్వులతో బతుకమ్మను తీసుకొని పిల్లల డాన్సులతో ఆనందించారు,

## దుర్గా మాత చల్లని చూపు అందరి మీద ఉండాలి



బచ్చన్నపేట సెప్టెంబర్ 29మేజర్ న్యూస్ (సూర్య): దుర్గ మాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు.శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా హిందు వాహిని యూత్ అసోసియేషన్ బచ్చన్నపేట వారు నిర్వహించిన అమ్మవారి మండపం వద్ద సహకరించిన దాత కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ ని హిందూ వాహిని కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రత్యేక మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీనివాస్, అఖిల్ మాల, నాగరాజు, రాజశేఖర్, మహమ్మద్ షబ్బీర్, కరుణాకర్, మహేష్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బతుకమ్మ సంబరాలు





జనగామ జిల్లా. సూర్య (ప్రతినిధి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలోఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లా నీలిమ పాల్గొని వారు స్వయంగా అందరితో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ తిరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి. బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అనిపించాయి ఆడపడుచులతో చేతుల సప్పట్లతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు,

## ఘనంగా సద్దుల బతుకమ్మ







జనగామ టౌన్,సెప్టెంబర్ 29,మేజర్ న్యూస్ సూర్య జనగామలో సద్దుల బతుకమ్మ పండుగ ను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సాయంత్రం మహిళలంతా బతుకమ్మలను ఒక్క చోట చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ..ఒక్కొక్క పువ్వేసి సందమామ ఒక్క జాములాయే అనుకుంటూ మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో,కోలలతో కోలాటాలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ఊర చెరువు వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాలకుర్తి మండల మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేయడం జరిగింది.దానిలో భాగంగా భాష బోయిన కళమ్మ, కమ్మగాని రేణుక, గుంటుపల్లి కృష్ణవేణి, మాదంశెట్టి మాధవి, పానుగంటి సునీత,దుస్స సోమలక్ష్మి, చిలువేరు రేణుక, ఏనుగుతల రేణుక, దండేపల్లి స్వప్న, కమ్మగాని పద్మ లకు పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు బోనగిరి రమాదేవి,ప్రధాన కార్యదర్శి బొగ్గారపు దివ్య జ్యోతి, కోశాధికారి నాగమళ్ళ వనిత లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి బోనగిరి కృష్ణమూర్తి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్,మండల ఉపాధ్యక్షుడు బొగ్గారపు నాగరాజు మరియు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల పంపిణీ



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తిలో సద్దుల బతుకమ్మ వేడుకలలో అలంకారప్రాయంగా బతుకమ్మను పేర్చిన మహిళలు భాషబోయిన కళమ్మకు మొదటి బహుమతి, కమ్మగాని రేణుకకు రెండోవ బహుమతి, చిలుకమారి విజయలక్ష్మి కి మూడవ బహుమతులను అందజేశారు,ఈ బహుమతుల కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర విద్యార్థి సంఘ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, పద్మశాలి సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, బాపూజీ విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, నాయకులు కామారపు సునీల్, చిలుకమారి ఉప్పలయ్య లతో పాటు నాయకులు పన్నీరు వెంకన్న, సింగారపు దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల

ఆత్మకూరు సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు అయిన సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకల్లో బాగంగా పెద్దాపురం మరియు గుడేప్పాడు గ్రామాలలో పాల్గొని ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇనగాల స్వగ్రామమైన ఆత్మకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకలకు చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వారి సతీమణి అవంతి రెడ్డి తో హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ప్రతీ సంవత్సరం (12 సంవత్సరాలుగా) ఆనవాయితీగా ఆడపడుచులందరికి గాజులు పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మలకు మొదటి బహుమతిగా 5వేల రూపాయలను, రెండవ బహుమతిగా 3వేల రూపాయలను మరియు కన్సొలేషన్ బహుమతులను ఇనగాల చారిటబుల్ ద్వారా ప్రధానం చేశారు.





## ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత





దంతాలపల్లి,సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ జిఎంసి,జిజిహెచ్ మహబూబాబాద్ సౌజన్యంతో ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులచే మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా నరసింహులపేట,దంతాలపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని,ఆరోగ్య శిబిరంలో 67 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు.కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత,చలపతిరావు,వినోద్,సిస్టర్స్ కళావతి, సుభద్ర, సంధ్య, అనూష ,భవాని,స్వప్న రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

### - బతుకమ్మ ఎత్తిన మాజీ ఎమ్మెల్యే సతీమణి సీతామాలక్ష్మి







నెల్లికుదురు,సెప్టెంబర్ 29,మేజర్ న్యూస్(సూర్య): మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ ను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సాయంత్రంమహిళలంతా బతుకమ్మలను ఒక్క చోట చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ..ఒక్కొక్క పువ్వేసి సందమామ ఒక్క జాములాయే అనుకుంటూ మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో,కోలలతో కోలాటాలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఐకానిక్ స్టార్ యూత్ భారీ బతుకమ్మనుఏర్పాటు చేయగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పరిపాటి వెంకటరెడ్డి, వెన్నకుల శ్రీనివాస్, పులి రామచంద్రు, మాజీ ఎంపీటీసీ వాణి, గొట్టుముక్కుల ఆదిరెడ్డి, వీరగాని మల్లేశం గౌడ్,సలుగుశ్రీనివాస్,ఎడ్ల మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 29. బయ్యారం మండలం వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు అన్ని గ్రామాల్లో మహిళలు, ఆడపడుచులు, సద్దుల బతుకమ్మ వేడుకలను సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గాంధీ సెంటర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి తొమ్మిదో రోజు దుర్గాష్టమి సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు అడవిలో అరుదుగా దొరికే తంగేడు, గునుగు పూలు, గుమ్మడి పూలు, సీతమ్మ జడ పూలు,మందార,గోరింట పూలు, రుద్రాక్ష పూలు,టేకు పూలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పసుపుతో గౌరమ్మను తయారు చేసి అలంకరణ చేశారు. పేర్చిన బతుకమ్మలను గాంధీ సెంటర్ లో ఒక్కచోట చేర్చి బతుకమ్మ పాటలు డీజె పాటలు, కోలాటం పాటలతో సంబురంగా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంబరాలు చేశారు. అనంతరం పసుపుతో చేసిన గౌరమ్మకు భక్తిగా పూజలు చేసి గంగమ్మ వడిలోకి చేర్చారు. ఈ బతుకమ్మ వేడుకలు గాంధీ సెంటర్ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు దుర్గ దేవి అలంకరణతో కూడిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి అమ్మవారి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య వార్త,సెప్టెంబర్ 29 శ్రీ దేవి నవరాత్రిల్లో ఎనిమిదవ రోజు బయ్యారం శ్రీ కోదండ రామాలయంలో ప్రతిష్టించిన అమ్మవారు శ్రీ మహా పుస్తకరూప సరస్వతీ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. సోమవారం, ఆశ్వయుజ శుద్ధ సప్తమి, మూలా నక్షత్రం రోజు ఇక నవరాత్రుల్లో మూలా నక్షత్రం రోజున అమ్మవారిని శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి నైవేద్యంగా ధద్యోజనం లేదా కొబ్బరి అన్నం, అటుకులు, బెల్లం వంటివి సమర్పించారు. శారద శరన్నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం రోజున అమ్మవారు శ్రీ పుస్తకరూప సరస్వతీ దేవి అవతారంలో మాత దర్శనమివ్వడంతో భక్తులకు అభయ ప్రధానం చేస్తోంది. శారదా శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ సరస్వతీదేవి అలంకారములో దర్శనమిస్తారు. మూలా నక్షత్రం శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతిగా శక్తిస్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవికీ శరన్నవరాత్ర ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతీ అవతారంలో కనిపించి భక్తులకు దర్శనమిస్తోంది. ఈ రోజు దర్శనం చేసుకున్న వారిని బుద్ధి,జ్ఞానాన్ని ప్రసాదిస్తోంది. సరస్వతీ దేవిని సేవించడం వలన విద్యార్థినీ విద్యార్థులకు అమ్మవారిని అనుగ్రహంవలన సర్వ విద్యలయందు విజయం పొందుతారని అర్చకులు సుదర్శన చార్యులు అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు ప్రాప్తులు అయ్యారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



కొత్త గూడ సెప్టెంబర్ 29మేజర్ న్యూస్( సూర్య): కొత్తగూడ మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన సోమవారం రోజున తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో భాగంగా బతుకమ్మ పండుగ పురస్కరించు కొని మహిళలు,పిల్లలు వేకువ జాముననే మేల్కొని తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజా మందిరం వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు, పిల్లలు బతుకమ్మలను కుటుంబ సమేతంగా బతుకమ్మలను ఓచోట పేర్చి బతుకమ్మ పాటలు పాడారు, ఈ సందర్భంగా బియ్యం, నువ్వుల పిండితో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం మహిళలు బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసి ఒకరికి ఒకరు పసుపు కుంకుమలతో వాయనం ఇచ్చి పుచ్చుకున్ని చాలా సంతోషంగా జరుపుకున్నారు.









## సరస్వతి దేవిగా అలంకరణలో అమ్మవారు





పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8 వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలోభక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం మరియు సరస్వతీదేవి ప్రత్యేక పూజ కార్యక్రమం జరిగింది. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కలగని కమిటీ అధ్యక్షుడు సందీప్ అన్నారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం గంగు జ్యోతి శ్రవణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, సభ్యులు గజ్జల్లి వెంకటేశ్వర్లు,బండి యాకన్న, నంగునూరి మహేష్, బండి కిరణ్,బండి మధు, కమ్మగాని సుధాకర్, పెనుగొండ సోమేశ్వర్, పెండ్లి శోభన్ బాబు,బెల్లి దిలీప్, కమ్మగాని భాను,అక్కినపల్లి ప్రవీణ్, కమ్మగాని శ్రవణ్ కుమార్, చిలుక మారి శివప్రసాద్, అనుముల నరేష్ రావు, ముత్తోజు రాము, కమ్మగాని ఉమామహేష్, చిలువేరు గజేందర్, కత్తుల ఆంజనేయులు, చిట్యాల మధు, చిట్యాల యాకేష్,భక్తులు పాల్గొన్నారు.

## తల్లుల ఆశీర్వాదంతో వైభవంగా వేడుకలు



మంగపేట, సెప్టెంబర్ 29, సూర్య, (మేజర్ న్యూస్): అత్యంత భక్తి శ్రద్దలతో చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు, యువతులు చిన్నా రులు వైభవంగా జరుపు కునే బతుకమ్మ పండుగలో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకు ండా మండలంలోని రమణక్కపేటలో ఆ గ్రామ దేవతలుకు సోమవారం ప్రత్యేకంగా పూజలు చేశారు. సంవృద్ధిగా వర్షాలు పడి సుఖసంతోషాలతో ఉండాలని గ్రామస్థులు అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకుని కొబ్బరికాయలు కొట్టారు.

## నవరాత్రుల ఉత్సవాలకు రూ.20వేల ఆర్థిక సాయం



గీసుగొండ సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన దేవీ నవరాత్రి ఉత్సవాలకు ప్రజా సేవకులు అల్లం స్వప్న-బాల కిషోర్ రెడ్డి దంపతులు రూ.20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్, రడం భరత్ కుమార్,డోలే చిన్ని,గడ్డమీది కుమారస్వామి,మాదాసి రాంబాబు,రడం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



మల్హార్, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేసుకుంటున్నారు. గౌరి దేవిగా భావించే బతుకమ్మను తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి మహిళలు ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న వార్డుల్లోని పరిసరాలు వెలుగుల మయంగా మారింది. మహిళలు రామా రామ ఉయ్యాలో అంటూ పూల పండుగని వందలాది మంది మహిళలు సాంప్రదాయంగా ఒకే దగ్గర చేరి కోలాట ఆట పాటలతో ఆడిపాడుతున్నారు. అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి.



# గ్రూప్ 1 డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన మౌనికను అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి

- కష్టపడితే ఫలితం వస్తుందనడానికి నిదర్శనం అని కితాబు
- తెలంగాణ పోలీస్ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచేలా నడుచుకోవాలని ఆకాంక్ష



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్) ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవడం తేలిక అవుతుందని అందుకు గ్రూప్ వన్ లో డీఎస్పీగా ఉద్యోగం పొందిన మౌనిక ఉదాహరణగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి చెందిన గ్రూప్ వన్ డిఎస్పి ఉద్యోగాన్ని సాధించిన మౌనికని, వారి తల్లిదండ్రులను జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో ములుగు జిల్లా ఎస్పీ సోమవారం శబరిష్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా కష్టపడి ఉద్యోగం సాధించిన మౌనికని అభినందించారు. మౌనికకు ఎల్లవేళలా తనకు వెన్నుదన్నుగా ఉండి ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. ఏ విధంగా అయితే ఉద్యోగం కోసం కష్టపడ్డారో ఉద్యోగంలో కూడా అదే విధంగా కష్టపడి విజయం సాధించాలని, తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని ఆకాంక్షించారు. తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి తనను సాధరంగా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగమైనా సాధించి తీరుతారని, ప్రపంచమంతటికి పరిచయమవుతారని, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడతారని మౌనిక దీనికి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఉద్యోగం రాకముందు మనం ఒక లక్ష్యం పెట్టుకొని ఏ విధంగా అయితే ఉంటామో, ఏ విధంగా ఆలోచిస్తామో ఉద్యోగం వచ్చాక కూడా ఏ లక్ష్యం కోసం అయితే కష్టపడ్డామో ఆ లక్ష్యం సాధించేంతవరకు అదేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఎల్లప్పుడూ ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీస్ దేశంలోనే ఉత్తమ పోలీసు వ్యవస్థగా పేరొందిందని, అందులో మీరు భాగమవుతున్నారని, పోలీస్ వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డి.ఎస్.పి రవీందర్, ఇనస్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, మౌనిక కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మంత్రి దుద్దిళ్ళకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఐత రాజిరెడ్డి



మల్హార్, సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్ కోటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీల రిజర్వేషన్ పై కేసు వేయడం తగదు



పాలకుర్తి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) స్థానిక ఎన్నికల బిసి రిజర్వేషన్ లపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన బట్టెంగిరి మాధవరెడ్డి తో తెలంగాణ రాష్ట్ర మోకుదెబ్బ అధికార ప్రతినిధి కమ్మగానీ వెంకటేశ్వర్లు ఫోన్లో కేసు ఉపసంహరణ కై మాట్లాడారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి బిసి రిజర్వేషన్లపై కేసు వేయడం తగదనీ వెంటనే మీరు కేసు వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితులలో వెనుకడుగు వేసేది లేదని బీసీల సంక్షేమ కోసం, చైతన్యం కోసం ఎంతవరకైనా వెళ్తామని కేసు వాపసు తీసుకోకపోతే ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మద్యం షాపుల నిలువు దోపిడి

- కోరింది కాకుండా ఇచ్చిందే తీసుకోవాలి అంటున్న మద్యం సిండికేట్ బాసులు
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు



వెంకటాపూర్(రామప్ప)సెప్టెంబర్29 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని వైన్స్ షాపుతో పాటు లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉన్న వైన్స్ షాపు యజమానులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు మద్యం ప్రియులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వైన్స్ షాపుల వద్ద కోరిన బ్రాండ్ మద్యం అడిగితే కోరిన బ్రాండ్ లేదనిదౌర్జనంగా ప్రవర్తిస్తున్నారని మద్యం ప్రియులుఅంటున్నారు. వెంక టాపూర్ మండలంలోని మద్యం సిండికేట్ వ్యాపారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపి స్తున్నారు.కేవలం సిండికేట్ వ్యాపారుల నుండి కొనుగోలు చేసిన మద్యాన్ని మాత్రమే బెల్టు షాపుల్లో అమ్మాలనే నిబంధన పెట్టడంతో మద్యాన్ని ఖరీదు చేయడానికి షాపుల వద్దకు వెళ్లి అడిగిన మద్యం బ్రాండ్ లేవని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో మద్యం ప్రియులు సిండికేట్ వ్యాపారుల ద్వారా బెల్ట్ షాపులలో ఉన్న మద్యం అదిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని సమాచారం.అదేవిధంగా మద్యం ప్రియులు క్వార్టర్ బాటిల్ మద్యం ఇవ్వమన్నా ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు.మద్యం నిబంధనలు ఉల్లంఘించి సిండికేట్ గా ఏర్పడి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారని పేర్కొన్నారు. సిండికేట్ వ్యాపారులుగా ఏర్పడిన మద్యం షాపు యజమాను లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా లక్ష్మీదేవిపేట గ్రామంలోని వైన్స్ షాపులో కల్తీ మద్యాన్ని విక్రయించడం వలన చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంకటాపూర్ మండలంలో ఉన్న వైన్స్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎన్ని మార్లు సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలు లేవని, కనీసం ఫోన్ కూడా ఎత్తి మాట్లాడడం లేదని,దీంతో ఎక్సైజ్ అధికా రులకు వైన్స్ షాపుల యాజమానుల మధ్య ఉండే సంబంధం ఏ విధంగా ఉందో అర్థమ వుతుంది.చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇక్కడి వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

